


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 22 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 31
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల నవమి రా.12.52, శతభిషం రా.8.34 వర్జ్యం. ఉ.6.27 వరకు తిరిగి రా.2.32 నుంచి 4.01 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.22 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.27 నుంచి 11.18 వరకు

# లష్కరే ఓ ఉగ్ర సంస్థ

- ముంబయి పేలుళ్లకు 15 ఏళ్లు
- లష్కరేను ఉగ్రసంస్థగా ప్రకటించిన ఇజ్రాయెల్
- భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ప్రకటన
- పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా
- వందలాది మందిని పొట్టనబెట్టుకుందని ఆగ్రహం

6లో





*భారత వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి జరిగి 15 ఏళ్లు కావొస్తోంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మారణహోమానికి కారణమైన లష్కరే తోయిబాను ఉగ్ర సంస్థగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.*

## దావూద్ గ్యాంగ్ పేరిట మోడీకి బెదిరింపులు

- హత్య చేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్స్
- అప్రమత్తమైన అధికారులు ఓ వ్యక్తి అరెస్టు
- వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు

*న్యూఢిల్లీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామని ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళవారం బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఫోన్ చేసిన వ్యక్తి తనను తాను మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం గ్యాంగ్ సభ్యుడిగా చెప్పుకొన్నాడు.*



6లో



6లో

### కాంగ్రెస్ నేతల ఇళ్లపైనే ఈడీ, ఐటీ దాడులా?

కేసీఆర్‌ను కాపాడేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారన్న రేవంత్ రెడ్డి

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు



5లో

- 276 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 89 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 1.76 శాతం పెరిగిన జేఎస్ డబ్ల్యూ స్టీల్ షేరు విలువ

## బీసీ బిల్లే అంతిమ లక్ష్యం



9లో

- బీసీ ముఖ్యమంత్రి ఒకే
- పార్లమెంటులో బీసీ బిల్లును ఎందుకు పెట్టడం లేదు
- అగ్రకులాలకు అడగకుండానే పదిశాతం రిజర్వేషన్లు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

# కాంగ్రెస్‌ను గంగా నదిలో కలిపేద్దాం

**కాంగ్రెస్ ఏమి ఒరగ బెట్టిండ్రని ఓట్లు అడుగుతుండ్రు**



3లో

- అన్ని రంగాలను దివాలా తీయించిన కాంగ్రెస్
- డబ్బు కట్టల మదం ఉన్నోళ్లను ఓడిద్దాం
- కాంగ్రెస్ వచ్చేది లేదు, అంతా గ్యాస్
- పల్లెలు కూడా పట్టణాల లెక్క అయినయి
- 50 ఏడ్లు ఎండబెట్టిండ్రు
- 10 ఏళ్లకే ఎంతోచేసినం
- నీళ్లు ఇచ్చినం, నిధులు తెచ్చినం
- లక్షల కిలోమీటర్లు రోడ్లు వేసినం
- ఆగం కావొద్దు- ఆలోచించి ఓటెయ్యండి
- ప్రజా ఆశీర్వాద సభలలో సిఎం కేసీఆర్

ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ ఏం జరగలేదని అభివృద్ధి, సంక్షేమం అడుగంటిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ మోసాల చరిత్ర అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కరెంట్ లేదని, అన్ని రంగాలలో రాష్ట్రం అధోగతి పాలైందని, అలాంటి పార్టీ రాష్ట్రానికి ప్రత్యేకించి తెలంగాణ సమాజానికి ద్రోహం చేసిందని, కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలి అని పిలుపునిచ్చారు.



3లో

# నీళ్లు, నిధులు నియామకాలు ఎక్కడ?

- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కెసిఆర్ పూర్తిగా విఫలం
- అవినీతిపై విచారణ జరిపిస్తాం
- హైదరాబాద్ సిటీ యువత నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం విఫలం
- బంగారం లాంటి రాష్ట్రాన్ని నాశనం చేశారు
- బీసీల కోసం 3,300 కోట్లు కేటాయించి 77 కోట్లనే ఖర్చు చేశారు
- బీఆర్ఎస్ జాతీయ పార్టీ పచ్చి బూటకం
- తెలంగాణలో బీసీ సిఎంని చేసి తీరుతాం
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్



2లో

### సమైక్య రాష్ట్ర సవాళ్లను అధిగమిస్తున్నాం

గంగపుత్రుల కుటుంబాల్లో సంతోషం నింపడమే బీఆర్ఎస్ లక్ష్యం: ఎమ్మెల్సీ కవిత

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




ఎన్నికల్లో మనం ఖర్చు పెట్టేది డబ్బులున్నవాళ్లే సొమ్ములే కదా

## మోసం చేసే పార్టీలు మనకొద్దు

- ఓటు బలంతో తిప్పికొడదాం
- కరోనా టైంలో కాంగ్రెస్ ఎక్కడుంది
- ఎన్నికలంటే మూడు రోజుల పండుగ కాదు అది ఐదేళ్ల జీవితం
- విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్‌ను గెలిపించాలి
- ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు



6లో



2లో

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ సురక్షితం

**అన్ని వర్గాల అభ్యున్నతి బిఆర్ఎస్‌తోనే సాధ్యం**

- గెలిచిన వెంటనే అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం
- రఘునందన్‌రావువి లుచ్ఛా మాటలు
- హామీలు అమలు చేయని ఎమ్మెల్యేలను ఓడిద్దాం
- దుబ్బాక సీటును కోరుకుంటున్నాం : రాష్ట్ర మంత్రి కేటీఆర్

తెలంగాణ బీజేపీకి దుబ్బాక ఉప ఎన్నిక విజయం అనూహ్యమైన బలాన్ని ఇచ్చింది. దుబ్బాక ఉపఎన్నికల్లో టీఆర్ఎస్‌పై హెూరాహెూరీగా పోరాడి బీజేపీ పైచేయి సాధించింది. టీఆర్ఎస్ సీటును బీజేపీ లాక్కుంది. అప్పుడు టీఆర్ఎస్‌ను దుబ్బాక ఓటమి నైతికంగా దెబ్బ తీసింది. దుబ్బాకలో ఈ సారి ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్ పంతం పెట్టుకుంది. అందుకే ఈ స్థానం నుంచి ఏకంగా ఎంపీనే బరిలోకి దించింది. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని దుబ్బాక నుంచి బీఆర్ఎస్ బరిలో నిలిపింది.



# టీడీపీ నేత బండారు సత్యనారాయణమూర్తిపై మంత్రి రోజా పరువునష్టం కేసు

టీడీపీ నేత బండారు సత్యనారాయణమూర్తి తనపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఏపీ మంత్రి రోజా నగరి కోర్టులో పరువునష్టం కేసు పెట్టారు. తన న్యాయవాదులతో కలిసి రోజా ఇవాళ కోర్టు వద్దకు వచ్చారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలను ఏమైనా అనొచ్చు అనుకునే మగవాడికి బుద్ధి చెప్పాలని... నాలాంటి ఒక మంత్రిని, ఒక ప్రముఖ నటిని, ఇక గృహిణిని ఎదుర్కోలేక పిచ్చి పిచ్చిగా వాగుతున్న బండారు గారు కానివ్వండి, భానుప్రకాశ్ కానివ్వండి, టీవీ5 రాజేంద్రను కానివ్వండి... వీళ్లను వదిలేది లేదు అని ఏదైతే చెప్పానో, అదే విధంగా వారిపై నగరి కోర్టులో కేసు పెట్టానని వెల్లడించారు.
నేను, నా కుటుంబం సమాజంలో తిరగకూడదు, మేం ఆత్మహత్య చేసుకోవాలి, ఈ రాజకీయాల నుంచి మేం కనిపించకుండా పోవాలి అనే క్రిమినల్ ఉద్దేశాలతో, పక్కా ప్రణాళికతో ప్రెస్ మీట్లు పెట్టి నా వ్యక్తిత్వాని దిగజార్చే ప్రయత్నం చేశారు. నా గౌరవానికి భంగం కలిగేలా వారు మాట్లాడుతున్న మాటలు చాలా బాధాకరం. వీటిని ఎలాగైనా అరికట్టాలన్నదే నా ఆలోచన. నాలాంటి మహిళకే ఇలాంటిది జరిగితే, మామూలు మహిళ ఇంకెంత భయపడుతుంది? బయటికి రాగలుగుతుందా? నేను న్యాయాన్ని నమ్ముతాను కాబట్టి వాళ్లపై న్యాయపరమైన చర్యలు చేపట్టాను అని రోజా వివరించారు.

# మనసుంటే మార్గం ఉంటుంది

**● మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టం భర్తీ ● 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు రూ. 161 కోట్ల ఆర్థిక సాయం విడుదల ● ఓఎన్జీసీ ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలల సాయం ● ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల ● సీఎం క్యాంపు కార్యాలయంలో వర్చువల్‌గా నిధులు విడుదల చేసిన సీఎం జగన్**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం నిధులు విడుదల చేశారు. దీంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 కుటుంబాలకు రూ.161.86 కోట్ల లబ్ధి చేకూరింది. క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఒక మంచి కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలో జరుపుకోవాలని అనుకున్నాం. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నాం. మనం ఇవ్వాలనుకున్న, చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసీ పైపు లైన్ ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికీ సాయం చేసేందుకు ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. నిజానికి ఇవాళ తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారం వద్ద పూడిక తీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నాం. ఆ కార్యక్రమం వీలునుబట్టి ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతామన్నారు.

**మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టం భర్తీ :** ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల, జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7500 మంది, మొత్తంగా 23,458 మంది ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నాం. నెలకు రూ.11,500 చొప్పున చెల్లించే ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడి, వారితో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. మత్స్యకారుల తరవున ఓఎన్జీసీతో మాట్లాడి 3 దశల్లో రూ. 323 కోట్లు నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించాం. ఈ రోజు 4వ విడతగా ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు 6 నెలలకు సంబంధించి రూ.161 కోట్లు పరిహారం ఈరోజు ఇక్కడి నుంచి నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమం జరుగుతోందన్నారు.

**మొత్తంగా రూ.485 కోట్లు పరిహారం :** నాలుగో విడతలో మనం ఇస్తున్న రూ.161 కోట్లు కలువుకుంటే మొత్తంగా రూ.485 కోట్లు పరిహారంగా 23,458 కుటుంబాలకు మనం ఇవ్వగలిగాం. ఇంతకుముందు 2012లో కోనసీమ జిల్లా ముమ్మడివరంలో జీఎస్‌పీసీ అప్పట్లో ఇదే రకమైన కార్యక్రమం చేయడం వలన 16,554 మంది మత్స్యకార కుటుంబాలకు నష్టం జరిగింది. రూ.78 కోట్లు ఇవ్వాల్సి ఉంటే అప్పటి నుంచి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు కూడా ఇవ్వని పరిస్థితి. మనకన్నా ముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఐదేళ్లు పరిపాలన చేసినా కూడా కనీసం ఇది ఇప్పించాలి, మత్స్యకార కుటుంబాలకు తోడుగా ఉండాలనే ఆలోచన చేయలేదు. ఈ డబ్బులు పడకపోతే ఆ మత్స్యకార కుటుంబాలు ఏ రకంగా బతకగలుగుతాయి ? వాళ్లకు ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పించాలన్న ఆలోచన గతంలో జరగలేదు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత మనసు పెట్టి వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఫస్ట్ మనం ప్రభుత్వం తరవు నుంచి ఇచ్చేసి తర్వాత కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ డబ్బును వెనక్కు ఇప్పించుకోగలిగామన్నారు.

**నాలుగోదఫా రూ.161 కోట్లు :** ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ మార్గం ఉంటుంది. ఎక్కడైతే మంచి చేయాలనే తపన ఉంటుందో అక్కడ దేవుడి సహకారం ఉంటుంది. దానికి నిదర్శనమే జీఎస్‌పీసీ పరిహారం ఉదంతం. ఉభయగోదావరి జిల్లాల్లో 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు మంచి చేసే కార్యక్రమాన్ని కూడా క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం వచ్చేటట్టుగా అడుగులు వేస్తూ నాలుగోదఫా రూ.161 కోట్లు ఇప్పిస్తూ మొత్తంగా రూ.485 కోట్లు ఇప్పించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. మత్స్యకారుల సంక్షేమం పట్ల ఎంతగా ప్రభుత్వం స్పందిస్తూ అడుగులు ముందుకు వేస్తోందన్నది చెప్పడానికి నిన్న విశాఖపట్నంలో జరిగిన ఘటనే ఉదాహరణ. 40 బోట్లు కాలిపోయాయని మన దృష్టికి వస్తే వెంటనే వాళ్లని ఆదుకోవాలని తపన, తాపత్రయం పడ్డాం. వాటికి ఇన్సూరెన్స్ ఉందా ? లేదా ? అని విచారణ చేశాం. ఇన్సూరెన్స్ లేదని తెలిసిన వెంటనే ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ మత్స్యకార కుటుంబాలకు నష్టం జరగకూడదని, వాళ్లకు మేలు చేయాలని, ప్రతి బోటు విలువ లెక్కగట్టమని చెప్పాం. ఆ బోటుకు సంబంధించి 80 శాతం ప్రభుత్వమే ఇచ్చేట్టుగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ చెక్కులు ఈరోజే పంపిణీ చేయాలని మంత్రులు, అధికారులను ఆదేశించాం. ప్రతి విషయంలో మనసుపెట్టి అన్ని రకాలుగా మత్స్యకారులకు తోడుగా ఉండే ప్రభుత్వం మనది. ఈ కార్యక్రమంలో సహకరించిన, తోడుగా ఉన్న ఓఎన్జీసీ అధికారులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని ఇన్నర్ రింగ్‌రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. అయితే సీఐడీ సమయం కోరడంతో విచారణను ఈనెల 23కి హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత జడ్జిలను దూషించారంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## రూ.751 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్



డిల్లీ: నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రూ.751.90కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తోపాటు దాన్ని నిర్వహిస్తోన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ నగరాల్లో రూ.661.69 కోట్ల ఆస్తులను కలిగి ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ వెల్లడించింది. దీంతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో యంగ్ ఇండియన్ రూ.90.21కోట్లు కలిగి ఉందని తెలిపింది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఇదివరకే విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది.ఇదిలాఉంటే, నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. సోనియా, రాహుల్ సహా కొందరు కాంగ్రెస్ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్య సంస్థ. యంగ్ ఇండియన్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90.25 కోట్లను వసూలు చేసుకునే హక్కును కేవలం రూ.50లక్షలు చెల్లించడం ద్వారా సొంతం చేసుకోవాలని సోనియా, రాహుల్ తదితరులు కుట్ర పన్నినట్లు భాజపా నేత సుబ్రమణ్యస్వామి 2013లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

# చంద్రబాబు బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంలో సీఐడీ పిటిషన్



**● స్కిల్ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ ఇచ్చిన ఏపీ హైకోర్టు ● ఈ నెల 28న జైలులో సరెండర్ కావాల్సిన అవసరం లేదన్న న్యాయమూర్తి ● క్వాష్ పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో**

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఏపీ సీఐడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీఐడీ సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో చంద్రబాబుకు సోమవారం హైకోర్టు బెయిలు మంజూరు చేసింది. చంద్రబాబు, టీడీపీ ఖాతాలకు నిధులను మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలూ సమర్పించలేకపోయిందని హైకోర్టు తేల్చిచెప్పింది. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు చంద్రబాబుకు రిమాండ్ విధించాలని అభ్యర్థించక ముందే తగిన ఆధారాలను సేకరించి ఉండాల్సిందని అభిప్రాయపడింది. నిధులు టీడీపీ ఖాతాలోకి చేరాయనేందుకు దర్యాప్తు సంస్థ (సీఐడీ) వద్ద ఆధారాలేవీ లేవని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని దర్యాప్తు లోపంగా భావిస్తున్నామని పేర్కొంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

**చంద్రబాబు...కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్‌పై విచారణ వాయిదా :** మద్యం కంపెనీల అనుమతుల కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. చంద్రబాబు తరవున సీనియర్ అడ్వకేట్ నాగ ముత్తు వాదనలు వినిపించారు. మద్యం కంపెనీలకు అనుమతుల సమయంలో ఎటువంటి అభ్యంతరాలు తెలపలేదని, ఆ సమయంలో ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న వారు అప్పుడు ప్రతిపక్షంలోనే ఉన్నారని, అభ్యంతరాలు చెప్పలేదన్నారు. రాజకీయ కారణంతో కేసు నమోదు చేశారని నాగముత్తు తెలిపారు. ప్రివిలేజ్ ఫీజు నిర్ణయం కూడా నిబంధనల ప్రకారమే తీసుకున్నారన్నారు. సీనియర్ అడ్వకేట్ నాగముత్తు వాదనల అనంతరం తదుపరి విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేశారు. సీఐడీ తరవు న్యాయవాది బుధవారం వాదనలు వినిపించనున్నారు.

# ఓటర్ల జాబితాలో అక్రమాలు

**● ఆధారాలతో సహా ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు ● రాజకీయ ఒత్తిళ్లతో తప్పుడు ఓటర్ల జాబితా ● ఈసీని కలసిన ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు బృందం**



అమరావతి .... ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల తొలగింపు, దొంగ ఓట్ల చేర్పులపై కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు చేసింది. ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు అధ్యక్షతన పార్టీ నేతల బృందం మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసింది. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ ఒత్తిళ్లతో తప్పుడు ఓటర్ల జాబితా తయారు చేసినట్లు ఈసీకి ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకుంటారని, కానీ ఏపీలో మాత్రం జగన్ వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. వారి కనుసన్నల్లోనే ఎన్నికల ప్రక్రియ జరుగుతోందని అచ్చెన్నాయుడు ఆరోపించారు.
ఎన్నికల సంఘానికి ఈ విషయంపై వివరించామని , అక్టోబర్ 27 వరకు దేశమంతా ఓటు వెరిఫికేషన్ ప్రక్రియ జరిగిందని అచ్చెన్నాయుడు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆ విధానం పూర్తిగా జరగలేదని.. దీనికి ఆధారాలతో సహా ఈసీకి వివరించామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఏపీలో దాదావు 10 లక్షల మంది ఫాం 6, ఫాం 7, ఫాం 8ని అప్లయ్ చేశారని.. వీటిపై ఈసీ దృష్టి సారించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
గతంలో ఏపీలో ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు ఒకే పోలింగ్ బూత్ పరిధిలోకి వచ్చేవారని , ఇప్పుడు పరిస్థితి మారిందని , ఇంట్లోని నలుగురిని నాలుగు పోలింగ్ బూత్‌లలోకి మారుస్తున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. చనిపోయినవారి వివరాలను, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నట్లు ఆధారాలతో సహా చూపించామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దాదావు 160 పోలింగ్ స్టేషన్లు ఈసీ నిబంధనలకు విరుద్ధంగా వున్నాయని చెప్పారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను బీఎల్‌వోలుగా నియమించారని.. దొంగ ఓట్లు తొలగించాలని ఈసీని కోరామని , దీనిపై వారు సానుకూలంగా స్పందించారని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## అన్ని వర్గాల అభ్యున్నతి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**● గెల్వంగనే అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం ● బిఆర్ఎస్ తోనే తెలంగాణ సురక్షితం ● రఘునందన్ రావువి లుచ్చా మాటలు ● హామీలు అమలు చేయని ఎమ్మెల్యేలను ఓడిద్దాం ● దుబ్బాక సీటును కోరుకుంటున్నాం ● రాష్ట్ర మంత్రి కేటీఆర్**



హైదరాబాద్: తెలంగాణ బీజేపీకి దుబ్బాక ఉప ఎన్నిక విజయం అనూహ్యమైన బలాన్ని ఇచ్చింది. దుబ్బాక ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ పై హోరాహోరీగా పోరాడి బీజేపీ పైచేయి సాధించింది. టీఆర్ఎస్ సీటును బీజేపీ లాక్కుంది. అప్పుడు టీఆర్ఎస్‌ను దుబ్బాక ఓటమి నైతికంగా దెబ్బ తీసింది. దుబ్బాకలో ఈ సారి ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్ పంతం పెట్టుకుంది. అందుకే ఈ స్థానం నుంచి ఏకంగా ఎంపీనే బరిలోకి దించింది. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని దుబ్బాక నుంచి బీఆర్ఎస్ బరిలో నిలిపింది. తాజాగా, దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువగర్జన సభ నిర్వహించింది. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. ఈ సభలో అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా ఉన్నారు. గతంలో దుబ్బాక మాకు దక్కలేదని ,ఈ సారి దుబ్బాకను కోరుతున్నాం అని మంత్రి కేటీఆర్ అన్నరు.ఇక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ ఇంటికే పరిమితం అవుతారని మంత్రి కేటీఆర్ అన్నారు. రఘునందన్ రావు పై ఒంటికాలిపై లేశారు. ఆయన చాలా సార్లు లుచ్చా మాటలు మాట్లాడారని, ఇంకా మాట్లాడుతూనే ఉన్నారని ఆగ్రహించారు. అప్పుడు ఆయన చెప్పిన హామీలు ఏవీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనను పరిశీలించి ఓటేయాలని, అన్ని వర్గాల అభ్యున్నతి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యం అని వివరించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ ఎవరి చేతుల్లో ఉంటే సురక్షితమో ఆలోచించి ఓటేయండని సూచించారు. రఘునందన్ రావు పై అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు. ఇదిలా ఉండగా నిజానికి దుబ్బాక గెలిచినప్పుడు రాష్ట్రంలో బీజేపీ ఒక కొత్త జోష్‌తో ఉంది. కానీ, ఇప్పుడు అదే ఉత్తేజం కనిపించడం లేదు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే అనే రేంజ్‌లో అప్పుడు ఉంది. కానీ, ఇప్పుడు నెంబర్ 3కి పరిమితం అవుతున్నది. ఈ సందర్భంలో బీజేపీ మళ్లీ దుబ్బాక సీటును గెలుచుకోవడం ఎలా అనే అంతర్మదనంలో ఆ పార్టీ నాయకత్వం ఉంది.

# లోకేష్ యువగళం పునఃప్రారంభం



**● త్వరితగతిన పూర్తి చేసే నిర్ణయం ● చంద్రబాబు అరెస్ట్ తరువాత ఆగిన లోకేశ్ యాత్ర ● మీకోసం పాదయాత్ర తరహాలో విశాఖలో ముగించే అవకాశం ● అదే సెంటిమెంటు లోకేష్ కొనసాగించే ఆస్కారం**

అమరావతి... ఏపీ రాజకీయంలో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. రాష్ట్రంలో మరో నాలుగు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. చంద్రబాబు కేసులతో టీడీపీలో డైలమా కొనసాగుతోంది. పవన్ కల్యాణ్ అటు తెలంగాణ లో బీజేపీతో..ఏపీలో టీడీపీతో పొత్తు కొనసాగిస్తోంది. ఇదే సమయంలో నారా లోకేశ్ తన తండ్రి అరెస్ట్ తో నిలిచిన యువగళం తిరిగి ప్రారంభించేందుకు నిర్ణయించారు. ముగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని వెనుక అనేక కారణాలు తెర మీదకు వస్తున్నాయి. యువగళం ప్రారంభం:నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభించేందుకు ముహూర్తం నిర్ణయించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో సెప్టెంబర్ 9వ తేదీన యువగళం పాదయాత్ర నిలిచిపోయింది. పాదయాత్ర నిలిచిపోయిన చోట నుంచి తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ నెల 24వ తేదీ నుంచి తిరిగి ప్రారంభం కానుంది. చంద్రబాబు అరెస్ట్ తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో లోకేశ్ యాత్ర ఆగింది. ఇక, చంద్రబాబు అరెస్ట్ తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాల పరామర్శ యాత్ర భువనేశ్వరి ప్రారంభించారు. కానీ, చంద్రబాబు మధ్యంతర బెయిల్ పైన విడుదల కావటంతో ఆ యాత్రను నిలిపివేసారు. ఇప్పుడు ఈ యాత్ర నిలిపివేయటం పైన ప్రశ్నలు మొదలయ్యాయి.
ఇక, లోకేశ్ యాత్ర ప్రారంభించిన త్వరలోనే విశాఖలో ముగించేలా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు గతంలో వస్తున్న మీకోసం పాదయాత్రను విశాఖలో ముగించారు. అదే సెంటిమెంటుతో లోకేష్ కూడా విశాఖలోనే పాదయాత్ర ముగించాలని నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాదయాత్రను కుదించే యోచనలో పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, చంద్రబాబు కేసుల వ్యవహారం తేలకపోవటం..జనసేనతో పొత్తు వేళ సీట్ల సర్దుబాటు..ప్రచారం వంటి అంశాలతో పాటుగా పార్టీ వ్యవహారాల కోసమే లోకేశ్ యాత్ర కుదించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో తెలంగాణ ఎన్నికల తరువాత పవన్ కల్యాణ్ తన వారాహి యాత్ర కొనసాగించాలని భావిస్తున్నారు. సుప్రీం తీర్పు తర్వాతే:పవన్ యాత్ర ఉత్తరాంధ్రలో కొనసాగించాలని పార్టీ సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. గోదావరి జిల్లాలతో పాటుగా ఉత్తరాంధ్రలో పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకోవాలనేది టీడీపీ - జనసేన వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో, లోకేశ్ ముందుగా ఇచ్ఛాపురం వరకు యాత్ర కొనసాగించాలని భావించినా..విశాఖలోనే ముగించనున్నారు.
ముగింపు సభకు కోర్టుల్లో చోటు చేసుకొనే పరిణామాల్లో వెసులుబాటు దక్కితే చంద్రబాబుతో పాటుగా పవన్, బాలయ్య హాజరు కానున్నారు. ఇక..విశాఖ నుంచి పవన్ తన యాత్ర ప్రారంభించనున్నారు. ఒకటి రెండు రోజుల్లో సుప్రీంలో చంద్రబాబు క్వాష్ పైన తీర్పు వెలువడుతుందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. ఆ తీర్పు తరువాత పూర్తి స్థాయి కార్యాచరణ ఖరారయ్యే అవకాశం ఉంది.

## సమైక్య రాష్ట్ర సవాళ్లను అధిగమిస్తున్నాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: స్మైక్య పాల్నో రూ.400 కోట్లు కూడా లేని మ్ష్య ప్రిశ్రమను రూ.30వేల కోట్లకు కేసీఆర్ నాయ్క్వంలో పెంచుకున్నామ్ని శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సమైక్య రాష్ట్ర పాలనలో ఎదుర్కొన్న సవాల్లను అధిగమిస్తున్నామని చెప్పారు. ఆ లక్ష్యాన్ని మ్రింత పెంచుకునేందుకు తోడ్పాటు అందిస్తామ్ని ఎమ్మెల్సీ అన్నారు. ప్రపంచ మ్ష్య కార్మికుల దినోత్సవం సంద్ర్భంగా నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ క్వితతో గంగ్పుత్ర సంఘం స్భ్యులు కలుసుకున్న సందర్భంగా ఆమె మాట్లాడారు.ప్రతి గంగ్పుత్ర కుటుంబంలో సంతోషం నింప్టమే త్మ ల్యమని, అందుకు బీఆర్ఎస్ పార్టీ అండ్గా ఉంటుంద్ని తెలిపారు. గంగ్పుత్రుల్ స్మ్యల్ను ప్రిష్కరించేందుకు క్ష్టిస్తాన్ని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగవుత్ర సంఘ నాయకులు అళ్లుల నారాయణ, బట్టు సాయిరాం, తోపారం గంగాధర్, బాల గంగాధర్, రమేష్ తో పాటు గంగవుత్ర సంఘానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.






# కాంగ్రెస్‌ను గంగా నదిలో కలిపేద్దాం

**• ఇందిరమ్మ రాజ్యం-ప్రగతి పూజ్యం • ఏమి ఒరగ బెట్టిండ్రని ఓట్లు అడుగుతుండ్రు**

**• అన్ని రంగాలను దివాలా తీయించిన కాంగ్రెస్ • డబ్బు కట్టల మదం ఉన్నోళ్లను ఓడిద్దాం • కాంగ్రెస్ వచ్చేది లేదు, అంతా గ్యాస్ • పల్లెలు కూడా పట్టణాల లెక్క అయినయి • 50 ఏడ్లు ఎండబెట్టిండ్రు • 10 ఏళ్లకే ఎంతోచేసినం • నీళ్లు ఇచ్చినం, నిధులు తెచ్చినం • లక్షల కిలోమీటర్లు రోడ్లు వేసినం • ఆగం కావొద్దు- ఆలోచించి ఓటెయ్యండి • ప్రజా ఆశీర్వాద సభలలో ముఖ్యమంత్రి కేసీఆర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ ఏం జరగలేదని అభివృద్ధి, సంక్షేమం అడుగంటిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ మోసాల చరిత్ర అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కరెంట్ లేదని, అన్ని రంగాలలో రాష్ట్రం అధోగతి పాలైందని, అలాంటి పార్టీ రాష్ట్రానికి, ప్రత్యేకించి తెలంగాణ సమాజానికి ద్రోహం చేసిందని, కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలి అని పిలువునిచ్చారు. మంగళవారం వైరా, డోర్నకల్, సూర్యాపేట ,మధిర లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో ఆయన పాల్గొన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ గతంలో కంటే బీఆర్ఎస్కు రెండు సీట్లు పెరుగుతాయన్నారు. కాంగ్రెస్లో 20 మంది సీఎంలు వున్నారని ,కాంగ్రెస్ తీసుకొచ్చేది భూమాతానా, భూమేతనా అని కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కపై మండిపడ్డారు. భట్టి గెలిచేది లేదు, సీఎం అయ్యేది లేదని కేసీఆర్ జోస్యం చెప్పారు. తమ ప్రత్యర్థి కాంగ్రెస్ గెలిచిన స్థానాల్లోనూ అభివృద్ధి చేశామని,పట్టు లేని భట్టి విక్రమార్క నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వస్తారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఎక్కడా పంటలు ఎండలేదని సీఎం గుర్తుచేశారు. విద్యుత్ వినియోగంలో తెలంగాణ అగ్రస్థానంలో వుందని, ఎవరూ అడగకున్నా దళితబంధు ఇస్తున్నామని కేసీఆర్ చెప్పారు. భట్టి వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని సీఎం చురకలంటించారు.ప్రజల కోసమే బీఆర్ఎస్ పుట్టిందని, రాయి ఏదో, రత్నం ఏదో ప్రజలు ఆలోచించాలని కేసీఆర్ పిలువునిచ్చారు. రిజల్ట్ రోజున దుకాణం క్లోజ్ కాదు, ఆ రోజే ప్రారంభమవుతుందని సీఎం అన్నారు. ప్రజలపై ప్రేమతో కాదు, ప్రత్యేక పరిస్థితుల్లోనే తెలంగాణ ఇచ్చారని కేసీఆర్ గుర్తుచేశారు. పదేళ్లుగా ఒల్లు దగ్గర పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం తెలిపారు. అభ్యర్థి గెలుపును బట్టే ప్రజల భవిష్యత్ వుంటుందని, తెలంగాణ ఇవ్వడంలో అనేకసార్లు దోకా చేశారని కేసీఆర్ మండిపడ్డారు. చిత్తశుద్ధి, కమిట్మెంట్తో పనిచేశామని సీఎం తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తయితే ఖమ్మం జిల్లాలో మరిన్ని ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుందని కేసీఆర్ వెల్లడించారు.యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తయితే, నల్లగొండ, సూర్యాపేట రూపురేఖలు మారిపోతాయన్నారు. జగదీశ్ రెడ్డి తనతో పాటు ఉద్యమకారుడు, 2001లో పిడికెడు మందిమి ఉంటిమని,పిడికెడు మందిలో ఆయన ఒకడు అని తెలియజేశారు. ఉద్యమం స్టార్ట్ చేసి కాంప్రమైజ్ కాకుండా, ఏ ప్రలోభానికి లోను కాకుండా తెలంగాణ ఉద్యమాన్ని నడిపాం. చివరకి ఏం దశ వచ్చింది. కాంగ్రెస్ దోఖా చేసింది. చివరకు నాకు తిక్కరేగి కేసీఆర్ శవయాత్రనా..? తెలంగాణ జైత్రయాత్రనా..? తేలాలని చెప్పి ఆమరణ దీక్షకు కూర్చొంటే అప్పుడు ప్రకటన చేశారు. అప్పుడన్న ఇచ్చారంటే ఇవ్వలేదు. మళ్లీ సకల జనుల సమ్మె, మీరంతా ఉప్పెనలాగా ఉద్యమం చేస్తే, 33 పార్టీలు మనకు మద్దతిస్తే అప్పుడు దిగొచ్చారు. ఇన్నిసార్లు దోఖా చేసి, ఇంత ఏడుపు ఏడిపించి, సాగు, మంచినీళ్లకు, కరెంట్కు ప్రతిదానికి బాధలు పెట్టి, రైతాంగాన్ని అప్పుల పాలు చేసినటటువంటి కాంగ్రెస్సా..? పదేండ్ల స్వల్ప కాలంలో ఇన్ని మంచి పనులు చేసిన బీఆర్ఎస్సా..? అధికారంలో ఉండాల్సింది.. దయచేసి ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. ఈ జిల్లాలో ఎంత మంది మంత్రులు కాలేదు..? జగదీశ్ రెడ్డి చేసిన పని ఒక్క మంత్రన్న చేసిండా..? దక్షిణ తెలంగాణలో మెగా పవర్ స్టేషన్ పెట్టాలంటే నల్లగొండలో పెట్టాలని కోరిండు. కృష్ణా నది ఒడ్డున జాగ చూసి 30 వేల కోట్లతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం అవుతోంది. నల్లగొండ, సూర్యాపేట జిల్లా రూపురేఖలు మారిపోతాయి. ఆర్థిక శక్తి పెరుగుతది అని కేసీఆర్ తెలిపారు.ఇప్పుడిప్పుడే తెలంగాణ ఒక దరిన పడుతున్నదని,కాంగ్రెస్ వస్తే పదేండ్లు మేం చేసిన కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతదన్నారు. ఈ కాంగ్రెస్ నాయకులు ఎంత దద్దమ్మలంటే, వట్టిగా గడబిడ చెడమాడ మాటలు మాట్లాడి పొద్దునోటి, సాయంత్రంవోటి మాట్లాడి గోల్ మాల్ చేయడం తప్ప ఎప్పుడన్న వీరు ప్రజల బాధలు పట్టించుకున్నారా.? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒకప్పుడు నల్లగొండ జిల్లాకు వస్తే లక్షల ఎకరాల్లో ఎక్కడ చూసినా ఆముదం పంటలు కనిపించేవని,ఇవాళ ఎక్కడ చూసినా బ్రహ్మాండమైన వరి చేన్లు, వరి కుప్పలు కనబడుతున్నాయన్నారు. మూడు కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిస్తున్నారన్నారు. ఇంతకు ముందు ఏమన్నరు. మీ తెలంగాణలో వడ్లు పండవు. మీది కరువు ప్రాంతం, వెనుకబడ్డ ప్రాంతం,



మీరు జొన్నలు, సజ్జలు పండించుకోవాలి. మీకు అదే బతుకు అని చెప్పారు. 50 ఏండ్ల కాంగ్రెస్ రాజ్యంలో అదే దారి. ఈ జిల్లాలో ఉన్న ఒక్క కాంగ్రెస్ నాయకుడు నోరు తెరవలేదు. కొట్లాడలేదు. మా నీళ్లు ఏవి అని అడగలేదు. అడిగితే ఈ దుస్థితి ఉండేది కాదు. ఈ దద్దమ్మలు 50 ఏండ్లు మనల్ని ఎండబెట్టారు. ఇవాళ పదేండ్ల స్వల్పకాలంలో కరెంట్ మంచి చేశాం. మంచి నీళ్లు తెచ్చాం. సంక్షేమం చేస్తున్నాం. లక్షల ఎకరాల్లో పంటలు పండే నీళ్లు తెచ్చాం. దయచేసి ఆగమాగం కావొద్దు. ఆలోచించి ఓటు వేయాలని మనవి చేస్తున్న అని కేసీఆర్ కోరారు. సూర్యాపేటలో వుల్లారెడ్డి చెరువు, నల్ల చెరువు, సద్దుల చెరువు ఎంత మంచిగా అయ్యాయి. నేనే ఆశ్చర్యపోయాను. మొన్న సూర్యాపేటలో కట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ హైదరాబాద్లో మల్టీప్లెక్స్ ఉన్నట్టు ఉన్నది. గతంలో కాంగ్రెస్ హయాంలో కాలవెట్టుకుందామంటే జాగ లేదు. ఇవాళ గ్రామాలు బాగుపడ్డాయి. పచ్చదనం పెరిగింది. లక్షల కిలోమీటర్ల సీసీరోడ్లు వేసినం. సూర్యాపేట మరింత బాగుపడాలంటే ఈ దరిద్రం కాంగ్రెస్ను గంగల పారేయాలి. కచ్చితంగా బీఆర్ఎస్సోళ్లను గెలిపించాలి. 12కు 12 సీట్లు గెలిపించాలి. డబ్బు కట్టల మదమున్నోడిని, కోట్ల విలువ చేసే ఓటుతోని గుద్ది కింద పడగొట్టాలి. నల్లగొండ వ్యాప్తంగా ఈ చైతన్యం, విప్లవం రావాలి అని కేసీఆర్ పిలువునిచ్చారు.కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చేదే లేదు మన్ను లేదు, అంత వట్టిదే గ్యాస్,70 నియోజకవర్గాలు తిరిగి చెవ్తున్నా ఈ మాట, మళ్ల పోయినసారి కంటే ఇంకో నాలుగు సీట్లు ఎక్కువతో వందకు వంద శాతం బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తుంది. జగదీశ్ రెడ్డి మంచి స్థానంలోనే ఉంటడు. డ్రై పోర్టుతో పాటు ఆయన కోరిన పనులన్నీ చేయించే బాధ్యత నాది. కమిట్మెంట్ ఉన్న నాయకుడిని జారవిడుచుకోవద్దు అని కేసీఆర్ పేర్కొన్నారు.

## గిరిజనులను మోసగిస్తున్న కేసీఆర్‌ని ఓడించాలి

### మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: గిరిజనులను మోసగిస్తున్న సీఎం కేసీఆర్ ని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ అన్నారు. మంగళవారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...12 శాతం రిజర్వేషన్ అని కేసీఆర్ మోసం చేశాడు. తండాలను గ్రామ పంచాయతీలను చేస్తానని మాట తప్పాడు. గిరిజన తెగలకు కార్పొరేషన్ నుంచి పైసా రాలేదు. ఆర్థికంగా బలోపేతం చేస్తామని మోసం చేశారు. గిరిజనులు కేసీఆర్‌కి ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతారు. కేసీఆర్‌కి ఓటమి తప్పదు. తెలంగాణలో ఉద్యోగాల భర్తీ జరగలేదు. ఐటీడీఏ ఫండ్స్ ఏమయ్యాయి. కాంగ్రెస్ పార్టీనే ఈ ఎన్నికల్లో అధికారంలోకి వస్తుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ పార్టీనే పోడు భూముల చట్టం తెచ్చింది. కేసీఆర్ గిరిజనులకు మాటలు చెప్పి మోసం చేస్తున్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిండు. ట్యాంక్ బండ్ పైన చెట్లు పెడితే డెవలప్మెంట్ అయినట్లు కాదు. ఉద్యమకారులకు కేసీఆర్ ఏం చేసిండు. లుంబిని పార్క్ వద్ద బంగ్లా కడితే అభివృద్ధి కాదు. గిరిజనులకు కాంగ్రెస్ మాత్రమే మేలు చేసింది. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకు కాంగ్రెస్ గెలిపించి గిఫ్ట్‌గా ఇవ్వాలి. మాకు టికెట్ రాకపోయినా మేము కమిట్మెంట్‌గా ఉన్నాం అని బలరాం నాయక్ తెలిపారు.


fincare Small Finance Bank
Registered Office: 301-306, 3rd Floor, ABHIJEET -V, Opp. Mayor's Bungalow, Law Garden Road, Mithakhali, Ahmedabad - 380006, Gujarat. www.fincarebank.com

LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from Fincare Small Finance Bank Ltd ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **28 November 2023 between 11:00 AM - 03:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink https://gold.samil.in)**

**ACHAMPET** - 23660000102048 23660000131263 23660000154929 23660000738181 23660000759911 23660001148753 23660001165481 23660001167627 23660001380805 | **ARMOOR** - 23660000646963 23660000785141 23660001197000 23660001318844 | **BANSWADA** - 23660000129617 23660000138410 23660000161775 23660000167584 23660000189183 23660000563409 23660000674190 23660000944353 23660001183116 23660001208112 | **BHUPALPALLY** - 23660000159280 23660000164630 23660000342835 23660000685629 23660000717881 23660000954633 | **BODHAN** - 23660001183856 | **CHOUTUPPAL** - 23660000125294 | **GAJWEL** - 23660000647482 23660000726583 23660000744029 23660001466944 | **GHANPUR** - 23660001166659 | **HANAMKONDA CIRCUIT HOUSE ROAD** - 23660000751065 23660001021983 | **HANAMKONDA KUC ROAD** - 23660000110173 23660000175349 23660000178453 23660000186718 23660000187636 23660000190090 23660000193724 23660000450312 23660000608026 23660000771607 23660000772205 23660000809878 23660000824059 23660001090061 | **HUSNABAD** - 23660000179082 23660000179262 23660000190200 23660000707310 | **HUZURABAD** - 23660000137402 23660000172834 23660000173663 23660000182175 23660000182745 23660000257115 23660000309199 23660000319150 23660000489998 23660000659479 23660000703147 23660000759821 23660000780730 23660001116724 23660001157386 23660001192669 23660001348297 23660001377562 23660001569111 | **HYDERABAD- BANJARA HILLS** - 23660000134527 23660000150886 23660000189413 23660000323312 23660000365372 23660000849182 23660001138713 | **HYDERABAD- KUKATPALLY** - 23660000125244 23660000158932 23660000504772 23660000692235 23660001040296 23660001201934 23660001202323 | **JAGTIAL** - 23660000119876 23660000181017 23660000714686 23660000720044 23660000722571 23660000744039 23660000774902 23660000777606 23660001407987 | **JANGAON** - 23660000104874 23660000172354 23660000182375 23660000647472 23660000761916 23660001059621 23660001144641 23660001171899 23660001178446 23660001300748 23660001410701 | **JOGIPET** - 23660000735656 | **KAMAREDDY** - 23660000155407 23660000536531 23660000677894 23660000681646 23660000710433 | **KARIMNAGAR** - 23660000048359 23660000097605 23660000150106 23660000554656 23660000663471 23660000941708 | **KHAMMAM** - 23660000114575 23660000155457 23660000670997 23660000796410 23660001202343 | **KODAD** - 23660000142692 23660000175949 23660000251756 23660000769442 23660000780890 | **KONDAMALLEPALLI** - 23660000191108 23660000735746 23660000735806 23660000775720 | **KOTHAGUDEM** - 23660000067623 23660000089801 23660000179682 23660000190500 23660000191518 23660000191788 23660000448266 23660000739409 23660000742093 23660000743231 23660001220808 | **MADHIRA** - 23660000127001 23660000158812 23660000708678 | **MAHABUBABAD** - 23660000080417 23660000111501 23660000113067 23660000113517 23660000118418 23660000131433 23660000158952 23660000160467 23660000161165 23660000163272 23660000185310 23660000192586 23660000561093 23660000681036 23660000746625 23660001136586 23660001195353 23660001510903 | **MAHBUBNAGAR** - 23660000718129 | **MANTHANI** - 23660000112709 23660000122540 23660000172434 23660000350180 23660000707920 23660000708668 23660000970983 23660000998040 23660001163774 | **MEDAK** - 23660000149639 23660000704455 | **MIRIYALGUDA** - 23660000142982 23660000761696 | **MOTHKUR** - 23660000194683 | **NAGARKURNOOL** - 23660000150036 23660000750457 23660001176380 | **NALGONDA** - 23660000187466 23660000199273 | **NARAYANAPET** - 23660000159040 23660000176147 23660000721223 23660001070049 | **NARAYANKHED** - 23660000134327 23660000142742 23660000158182 23660000163622 23660000319090 23660000500859 23660000506298 23660000628078 23660000725155 23660000758903 23660000773303 23660000785531 23660000951679 23660001165251 | **NARSAMPET** - 23660000131693 23660000161735 23660000182105 23660000403302 23660000541291 23660000690039 23660000702189 23660000714846 23660000718229 23660000734518 23660000734648 23660000745057 23660000753562 23660000757874 23660000781308 23660000997442 23660001141576 23660001146577 23660001340262 | **NIZAMABAD** - 23660000748292 23660000748642 23660000821814 23660000896112 23660001019487 23660001599843 | **PARKAL** - 23660000127181 23660000146134 23660000155167 23660000158702 23660000565365 23660000746815 23660000749580 23660000753252 23660001164593 23660001165761 23660001382052 | **PEDDAPALLI** - 23660000117880 23660000135455 23660000141613 23660000187426 23660000187956 23660000388918 23660000554366 23660000574648 23660000645655 23660000675158 23660000698864 23660000713338 23660000714176 23660000716563 23660000748722 23660000781048 23660001179404 23660001294827 | **SANGAREDDY** - 23660000121062 23660000167174 23660000185280 23660000186338 23660000293356 23660000372278 23660000392460 23660000392540 23660000406346 23660000553328 23660000782876 | **SATHUPALLY** - 23660000121362 23660000153301 | **SIDDIPET** - 23660000134657 23660000166176 | **SURYAPET** - 23660000059638 23660000179622 23660000664399 23660000669850 23660000755698 | **THORRUR** - 23660000117800 23660000126313 23660000749460 | **VEMULAWADA** - 23660000120093 23660000133919 23660000178553 23660000178893 23660000258273 23660000690229 23660000714266 23660000714316 23660000734958 23660000736034 23660000742693 23660000748892 23660000761906 23660000772855 23660000775260 23660000779653 | **YADADRI-BHONGIR** - 23660000168513 | **ZAHIRABAD** - 23660000175939 23660000772395 |

Note: The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
Fincare Small Finance Bank



DBS

21 నవంబర్ 2023న విడుదలైన గోల్డ్ లోన్ ఇ-వేలం నోటీసు ప్రకటనకు కొరిజెండమ్

21 నవంబర్ 2023న విడుదల చేసిన వేలం నోటీసు ప్రకటనలో, స్థూల బరువు మరియు నికర బరువు వివరాలు అనుకోకుండా పరస్పరం మారాయి.

తదనుగుణంగా ప్రకటనను చదవమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము



MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 04.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ASWARAOPET:** F17234, F17344, F18226. **BHADRACHALAM:** F77141, F77755, F93637, F93930, F94099, F94316. **KOTHAGUDEM-POST OFFICE ROAD:** F17557, F18185, F18226, F18553, F18566, F18590, F18602, F18615, F18627, F18644, F18666, F18691, F18722, F18731, F18745, F18757, F18771, F18847, F18880, F18903, F18941, F18955, F18980, F19010, F19011, F19040, F19041, F19046, F19104, F19170, F19471. **KOTHAGUDEM:** F55177. **MANUGURU-MAIN ROAD:** 3352000060, F58222. **NEW PALONCHA:** F52896.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 14.12.2023 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, House No 6-2-206, Opposite Vasndhara Silks, Kothagudem - 507101. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్



MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 04.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ENKOOR-KHAMMAM:** F28045. **KALLUR-KHAMMAM:** F17646. **KHAMMAM 1:** 0410000361. **KHAMMAM 2:** F48820, F49312, F76461, F77032. **KHAMMAM - BURAHANPURAM:** F13646, F13692, F21734, F24501, F24552, F25060, F25154. **KHAMMAM-MUSTAFA NAGAR:** F11821, F12339, F12410. **SATHUPALLI:** F24155, F44740. **WYRA:** F25093.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 14.12.2023 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., Ground Floor, Pasumarthy Building, 2-3-121/1, Gandhi Chowk, Near Rajiv Gandhi Statue, Khammam, Telangana - 507003. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్



MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 04.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**JANAGAON DISTRICT - JANAGAON:** F12183, F21418. **THARIGOPPULA-WARANGAL:** F17973, F18088, F18146, F18400. **JAYASHANKAR BHUPALPALLY DISTRICT - BHUPALPALLY:** F10717, F9503, F9600. **KATARAM:** F16918, F16932, F16962, F16983, F17001, F17071, F17152, F17236, F17237, F17359, F17417, F17513, F17527, F17561, F17704, F17715, F17736, F17828, F17858, F20165. **MAHABOOBABAD DISTRICT - KESAMUDRAM:** F23507, F23745. **MAHABOOBABAD:** F43999, F64847, F69205, F79578, F79648, F79820, F79827, F79966, F80020, F80088, F80100, F80127, F80169, F80211, F80304, F80307, F80753, F80858, F80972, F80990, F80998, F81174, F81277, F81468, F81651, F85834. **MARIPEDA:** F4631, F5856, MRPD#9/T1-MG. **THORRUR:** F28518, F28637, F28649, F28824, F28936, THRR#112-MG, THRR#89/T-MG.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 15.12.2023 ఉ.10.00 గం.లకు **BHUPALPALLY:** Muthoot FinCorp Ltd., First Floor, B.Shankaraiah, HNo:3-222/C ,Main Road Bhupalpally, SBI Line, Above Shiva Book Stall, Bhupalpally, Telangana - 506169. **JANAGAON:** Muthoot FinCorp Ltd., First Floor, Alladi Complex, 2-6-143, Bus Stand Road, Near D S P Office, Jangaon, Telangana - 506167. **MAHABOOBABAD:** Muthoot FinCorp Ltd., First Floor, Tirumala Building, 3-5-1/2,3, Narsampet Road, Opposite APSRTC Bus Stand, Mahaboobabad, Telangana - 506101. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి. ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్


# పల్లాకు ముత్తిరెడ్డి ముప్పు!

**• గ్రామ స్థాయిలో కలహాలు, వర్గపోరు • నిరసనలు వ్యక్తం చేస్తున్న యాదిరెడ్డి వర్గం • అడుగడుగునా అడ్డగింతలు • రాజేశ్వర్ రెడ్డిని ఓడించేందుకు ఒక్కటైన వ్యతిరేక శక్తులు**



ముత్తిరెడ్డి యాదిరెడ్డి    పల్లా రాజేశ్వర్ రెడ్డి

వరంగల్ ప్రత్యేక ప్రతినిధి,నవంబర్ : జనగామ నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి పరిస్థితులు అనుకూలించడం లేదా..? సొంత పార్టీలోనే వేరు కుంపట్లు, గ్రూపు రాజకీయాలతో అంతా చెడిపోయేలా ఉందా..? నమ్మినోళ్లలోనే పెద్ద సంఖ్యలో కోవర్టులున్నారా? జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వేవ్, ప్రచార దూకుడుకు అనుగుణంగా పల్లా ప్రణాళికల్లో వైఫల్యం చెందుతున్నారా? అంటే అవుననే సమాధానమే వస్తోంది ఆ పార్టీ ముఖ్య నేతల నుంచి. ఎమ్మెల్యే కావాలనే ఎన్నో ఆశలతో జనగామ టికెట్ను ఏరికోరి కొట్లాడి మరీ సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి క్షేత్రస్థాయి రాజకీయంలో మాత్రం తేలిపోతున్నట్లుగా తెలుస్తోంది. జనగామ బీఆర్ఎస్లో ముత్తిరెడ్డి, పల్లా వర్గీయులుగా వర్ధిల్లుతున్న పార్టీలో సమన్వయలేమి స్పష్టంగా కనిపిస్తోందని, ఈ పరిణామాలు ప్రచార నిర్వహణపై ప్రభావం చూపుతోందని, క్షేత్రస్థా యిలోని పార్టీ క్యాడర్ను ముందుకు నడిపించడం లోనూ వైఫల్యాలను ఎదుర్కో వాల్సి వస్తోందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ పరిణామాలను పరిగణ లోకి తీసుకుని సరి చేసుకోకుంటే మాత్రం పల్లాకు చేదు ఫలితం దక్కక మానదని హెచ్చరింపు సూచనలు చేస్తుండటం గమనార్హం. సొంత పార్టీలో వేరు కుంపట్లు ముత్తిరెడ్డి, పల్లా వర్గీల మధ్య నేటికి సయోధ్య కుదరకపో వడంతో పార్టీలో అంతర్గత కలహాలకు దారితీస్తోందని సమాచారం. ఇరువర్గాల నమ్మిన బంట్లు ఇద్దరి వ్యక్తుల మధ్య మూడు రోజుల క్రితం బచ్చన్నపేట ఫంక్షన్ హాల్లో గొడవ కూడా జరిగినట్లు సమాచారం. ఇటీవల పల్లా కొమురవెల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో స్థానిక యువకులు పల్లాకు అడ్డుపడి మీరు ఓట్లు ఎలా అడుగుతారని నిలదీశారు. అలాగే దూల్మిట్టలో కూడా పల్లాకు ప్రజల నుంచి నిరసన వ్యక్తమైంది. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బాధ్యతలు అప్పజెప్పకుండా, తన వెంట ఉండే నాన్ లోకల్ వ్యక్తులకే ప్రాధాన్యం ఇవ్వడంతో స్థానిక నాయకత్వం పెదవి విరుస్తోంది. ముత్తిరెడ్డి, పోచంపల్లి అనుచరులను పల్లా వర్గం, అనుచరులు పూర్తిగా అప్రాధాన్యం చేసేశారన్న చర్చ పార్టీలో జరుగుతోంది. దీంతో ముత్తిరెడ్డి, పోచంపల్లి అనుచరులు ప్రస్తుతం జనగామ బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు, ప్రచారంలో నామ్ కే వాస్తే అన్నట్లుగా కొనసాగుతున్నారన్న అభిప్రాయం ఉంది. రాజేశ్వర్ రెడ్డిని ఓడించేందుకు బిఆర్ఎస్ వ్యతిరేక శక్తులు ఒక్కటైన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పల్లా రాజేశ్వర్రెడ్డి పరిస్థితులను గమనించి సరిదిద్దుకోకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదంటూ సొంత పార్టీ నేతలు హెచ్చరిస్తున్నారు.

# నీళ్లు నిధులు నియామకాలు ఎక్కడ?

**• కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కెసిఆర్ పూర్తిగా విఫలం • అవినీతిపై విచారం జరిపిస్తాం • హైదరాబాద్ సిటీ యువత నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం • బంగారం లాంటి రాష్ట్రాన్ని నాశనం చేశారు • బీసీల కోసం 3,300 కోట్లు కేటాయించి 77 కోట్లమే ఖర్చు చేశారు • బీఆర్ఎస్ జాతీయ పార్టీ పచ్చి బూటకం • తెలంగాణలో బీసీ సిఎంని చేసి తీరుతాం • కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బంగారం లాంటి తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఆరోపించారు. మంగళవారం కేంద్రమంతి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నీళ్లు..నిధులు.. నియామకాలు ఎక్కడ? : కాళేశ్వం ప్రాజెక్టు నిర్మాణం చేయటంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిస్తామని, బీసీ నేతను ముఖ్యమంత్రి చేసి తీరుతాం. ఎస్సీ వర్గీకరణపై ప్రధానమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. నీళ్ళు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రజల ఆకాంక్ష. అది నెరవేరనేలేదన్నారు. హైదరాబాద్ లాంటి సిటీని.. నైపుణ్యం ఉన్న యువతను ఉపయోగించుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర చేసిన అప్పులు రాబోయే తరాలకు భారంగా మారుతోంది. తెలంగాణ రాష్ట్రానికే ఎంతో గొప్పగా చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోతున్నాయని, నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధాన అంశంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. మిగులు బడ్జెట్తో ఏర్పాటైన తెలంగాణ ఇప్పుడు పూర్తిగా అప్పులపాలైంది. తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ సరిగా లేదు. రానున్న తరాల ప్రజలపై రుణభారం మోపుతున్నారు. దళితబంధు పథకం ఎంతో గొప్పదని చెప్పి అమలు చేయకుండా మోసం చేశారు. అధికారంలోకి రాగానే దళిత వ్యక్తిని సీఎం చేస్తామన్నారు. చేయలేదు. ఎస్సీ అయిన తాటికొండ రాజయ్యను డిప్యూటీ సీఎం చేసి ఆ పదవి నుంచి ఆరు నెల్లలోనే ఆయనను తొలగించారు. రూ.3,300 కోట్లు బీసీల అభివృద్ధి కోసం వినియోగిస్తామని చెప్పి కేవలం



రూ.77కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఆ నిధులన్నీ ఎందుకోసం వాడారో తెలియదు. తెలంగాణలో 11 వర్సిటీల పరిధిలో 2వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడిందన్నారు. దేశవ్యాప్తంగా 72 శాతం అక్షరాస్యత ఉంటే తెలంగాణలో 66 శాతంగా ఉంది. జాతీయ సగటు కన్నా ఇది తక్కువ. తెలంగాణ ప్రభుత్వం విద్యకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదు. రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు.నీళ్లు.. నిధులు.. నియామకాల పేరుతో ఏర్పాటైన రాష్ట్రంలో బీఆర్ఎస్ హామీలేవి నెరవేరలేదు.కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు ప్రధానమంత్రిని కూడా రాజకీయ విమర్శలకు వాడుకోవడం సిగ్గుచేటు.ప్రధానమంత్రి అనే గౌరవం లేకుండా కించపర్చే ప్రభుత్వం తెలంగాణకు అవసరమా? జనవరి 22న అయోధ్య రామమందిరం ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వర్గీకరణపై బిల్లు ప్రవేశపెడతాం.కేసీఆర్ ను జాతీయ నేతగా ఎవరూ ఒప్పుకోవడం లేదు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అనేది ఒక బూటకం బంగారం లాంటి రాష్ట్రాన్ని నాశనం చేశారు.

# బిజినెస్

## మెయిల్ కోహోర్ట్ మారుతీ సుజుకి విజేతలు

న్యూఢిల్లీ : మారుతి సుజుకి తన మొబిలిటీ ఆటోమొబైల్ ఇన్నోవేషన్ ల్యాబ్ యొక్క కోహోర్ట్ 8 విజేతలను ప్రకటించింది – ఇది మారుతి సుజుకి ఇన్నోవేషన్ గొడుగులో భాగమైన ప్రోగ్రామ్. ఈ చొరవ వ్యాపార ప్రాంతాలలో సామర్థ్యాన్ని పెంచడానికి వినూత్న పరిష్కారాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కోహోర్ట్ 8లో, మెథడోమి.ఏఐ , ఓన్లీ గుడ్, ఎప్ ఏఆర్ ట్విన్‌పెఫ్‌పేక్ అనే ఐదు స్టార్టప్‌లు విజేతలుగా ప్రకటించబడ్డాయి.కోహోర్ట్ 8 దేశవ్యాప్తంగా 14 స్టార్టప్‌లు తమ ఆలోచనలను ప్రదర్శించడాన్ని చూసింది. ఇక్కడ, స్టార్టప్‌లు తయారీ, సర్వీస్, పార్ట్స్ యాక్సెసరీస్ లాజిస్టిక్స్, డిజిటల్ ఎంటర్‌ప్రైజ్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్ బిజినెస్ డొమైన్‌లకు సంబంధించిన పరిష్కారాలను ప్రతిపాదించాయి. మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓ హిసాషి టేకుచి మాట్లాడుతూ, ఆచరణాత్మకంగా అమలు చేయబడిన ఆవిష్కరణలు సామాజిక ప్రయోజనాలను తీసుకురావడానికి, జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మరియు ఉద్యోగాలను సృఎష్టించడానికి సహాయపడుతున్నాయి. ఆవిష్కరణలను నడిపేందుకు స్టార్టప్‌ల భారీ సామర్థ్యాన్ని గ్రహించి, భారత ప్రభుత్వం స్టార్టప్ ఇండియా చొరవను చేపట్టింది. మారుతి సుజుకిలో, మేము ఈ సామర్థ్యాన్ని గ్రహించాము మరియు మొబిలిటీ పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక-ప్రారంభించబడిన పరిష్కారాలను సహ-సృఎష్టించడానికి స్టార్టప్‌లతో చురుకుగా పని చేస్తున్నాము. వ్యాపారంలో సానుకూల ప్రభావాన్ని తీసుకురావడంలో మా స్టార్టప్ ప్రోగ్రామ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోంద న్నారు.

## 24 నుండి అమేజాన్ మూడవ ఎడిషన్ ద బ్యూటీ సేల్




బెంగళూరు : అందాల ఔత్సాహికులారా, ఈ సంవత్సరం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బ్యూటీ షాపింగ్ కోలాహలం కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి 24 నుండి 26 నవంబర్ 2023 వరకు అమేజాన్ బ్యూటీ పై అమేజాన్ వారి ద బ్యూటీ సేల్ లోరియల్ ప్రొఫెషనల్ సహకారంతో మేబిలైన్ ద్వారా అందించబడ తుంది. మీ అందాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా రాబోయే శీతాకాలం మరియు పండుగల సీజన్‌ను ఆహ్వానించండి మరియు లగ్జరీ బ్యూటీ పై 50% వరకు తగ్గింపుతో మీకు ఇష్టమైన బ్యూటీ ఉత్పత్తుల పై 60% వరకు తగ్గింపును పొందండి. ఈ సంవత్సరం, 'ది బ్యూటీ సేల్' అందాన్ని ప్రేమించే వారి విభిన్న అవసరాలు మరియు ప్రాధాన్యతలను తీర్చడానికి రూపొందించబడింది. ప్రీమియం బ్యూటీ ఉత్పత్తుల యొక్క విస్తృఎతమైన శ్రేణి -బ్యూటీ నుండి బార్బీకోర్ లుక్స్ వరకు ట్రెండింగ్ జెన్ జడ్ ప్రాధాన్యత గల ఉత్పత్తులు, స్థిరమైన బ్యూటీ బ్రాండ్‌లు, విభిన్న శ్రేణి బహుళ-ప్రయోజన ఉత్పత్తులు మరియు తాజా సౌందర్య పరికరాల నుండి ఎంచుకోవచ్చు.

శీతాకాలం సమీపిస్తూ, వివాహాల సీజన్ కూడా వస్తున్న సందర్భంలో, మిమ్మల్ని మెరిపించే విధంగా మరియు ఫోటోకు-సిద్ధంగా ఉంచే అందానికి అవసరమైన వస్తువులను స్టాక్ చేసుకోవడానికి ఇది సరైన సమయం. హైడ్రేటింగ్ మాయిశ్చరైజర్‌లతో , పోషణనిచ్చే సీరమ్‌లు, ముఖం మరియు బాడీ ఆయిల్‌లు మరియు చలి వాతావరణం యొక్క ప్రభావాలను ఎదుర్కోవడానికి రక్షిత చర్మం మరియు హెయిర్ మాస్క్ లతో మెరిసే క్షణాల కోసం సిద్ధంగా ఉండండి. రాబోయే పండుగ వేడుకలు మరియు వివాహాల సమయంలో లోపాలు లేని మరియు శాశ్వతమైన రూపం కోసం మీ సేకరణను మన్నికైన, గొప్ప మేకప్ ఉత్పత్తులతో మెరుగుపరచడం మర్చిపోవద్దు. కస్టమర్స్ ప్రతి లగ్జరీ బ్యూటీ కొనుగోలుతో అమోఘమైన డీల్స్ మరియు ఉచిత బహుమతిని ఆస్వాదించవచ్చు, బై మోర్ మరియు సేవ్ ఆఫర్స్ ను సేవ్ చేయండి, అర్ధరాత్రి వరకు ఉండే ఉత్తేజకరమైన 8 పిఎం డీల్స్, సబ్‌స్క్రైబ్ మరియు సేవ్‌తో 10% వరకు ఆదా చేసుకోండి మరియు ఇంకా ఎన్నో వాటితో పొదుపు చేయండి. షాపింగ్ కార్యక్రమంలో మేకప్, పరిమళాలు, క్లీన్ బ్యూటీ, లగ్జరీ బ్యూటీ మరియు మరిన్నింటిలో ఉత్తేజకరమైన కొత్త ఆవిష్కరణలు కూడా ఉంటాయి. అంతేకాకుండా మా కస్టమర్ షాపింగ్ మరియు ఉత్పత్తి వినియోగ అనుభవాన్ని మెరుగుపరచడం నుండి ఉత్పత్తి అనుకూలత, వినియోగం మరియు చిట్కాలు మరియు ఉపాయాల వరకు వివరించే వినోదం మరియు లైవ్ సెషన్‌ల ద్వారా కస్టమర్స్ తాము ఇష్టపడే సృఎష్టికర్తలతో అమెజాన్ షాపింగ్ అప్లికేషన్ లో ప్రత్యక్షంగా సంభాషించవచ్చు. అద్భుతమైన బ్రాండ్ భాగస్వామ్యాలు, రోజువారీ సోషల్ మీడియా బహుమతులు మరియు తెలివైన సృఎష్టికర్త కంటెంట్ మరియు మరిన్నింటితో, అమేజాన్ వారి ఈ బ్యూటీ సేల్ ఎడిషన్ మా కస్టమర్స్ కు ఇంతకు ముందు లేని విధంగా ఆహ్లాదకరమైన, ఆకర్షణీయమైన మరియు ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది.

### తిరువనంతపురం నుంచి కౌలాలంపూర్ కు

## ఎయిర్ ఆసియా డైరెక్ట్ ఫ్లైట్




కొచ్చి భారతదేశంలో ప్రముఖ ఎయిర్ లైన్స్ కంపెనీగా పేరు తెచ్చుకున్న ఎయిర్ ఆసియా తన కొత్త సర్వీసుని ఇవాళ మొదలుపెట్టింది. కేరళ రాజధాని తిరువనంతపురం లేదా త్రివేండ్రం నుంచి కౌలాలంపూర్, మలేషియాకు కొత్త సర్వీసుని ప్రకటించింది. దీంతో ఇది కేరళ రాష్ట్రం నుంచి రెండో అంతర్జాతీయ విమాన సర్వీసు. గతంలో 'గాడ్స్ ఓన్ కంట్రీ' అయినటువంటి కేరళ కొచ్చి నుండి కౌలాలంపూర్‌కు వారానికోసారి విమాన సర్వీసు ఉండేది.ఈ కొత్త సర్వీసు 21 ఫిబ్రవరి 2024న వారానికి నాలుగు సార్లు ఫ్రీక్వెన్సీతో బయలుదేరుతుంది. తద్వారా మలేషియా రాజధాని నగరం అయినటువంటి కౌలాలంపూర్ కు ప్రయాణించాలని చూస్తున్న అన్ని వర్గాల ప్రయాణికుల నుండి విశేషమైన ప్రతిస్పందనను అందుకోవచ్చని భావిస్తున్నారు. కౌలాలంపూర్ అనేక నిర్మాణ అద్భుతాలకు నిలయం, నోరూరించే స్థానిక వంటకాలు, ఆకట్టుకునే మార్కెట్లు లాంటి ఎన్నో అద్భుతాలు ఈ దేశంలో ఉన్నాయి.2008లో ఎయిర్ ఆసియా తిరుచిరాపల్లి-కౌలాలంపూర్ రూట్ లో మొదటి సర్వీసుగా విమానాలను ప్రారంభించినప్పటి నుండి భారతదేశం నుండి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణీకులను చాలా కాలంగా కనెక్ట్ చేసింది. ఈ కొత్త కనెక్టివిటీ ప్రారంభంతో భారతదేశం నుండి మలేషియాకు ఎయిర్‌లైన్ యొక్క 9వ మార్గాన్ని అందిస్తుంది. ప్రస్తుతం మలేషియా కు ఎయిర్ ఆసియా దక్షిణ భారత నగరాలైనటువంటి చెన్నై, తిరుచిరాపల్లి, హైదరాబాద్, కొచ్చి, బెంగళూరు మరియు కోల్‌కతా మీదుగా 6 ప్రత్యక్ష మార్గాలను అలాగే ఉత్తర భారతదేశం నుండి 2 ప్రత్యక్ష మార్గాలను నడుపుతోంది. అలాగే ఉత్తర భారతదేశం నగరాలైన అమృఎత్‌సర్ మరియు న్యూఢిల్లీకి మలేషియాకు ఎయిర్ ఆసియా సర్వీసులు ఉన్నాయి.

## గ్లోబల్ టాలెంట్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నఎన్ఎస్ డిసి

న్యూదిల్లీ : భారతదేశాన్ని అంతర్జాతీయ నైపుణ్య కేంద్రంగా నిలబెట్టడానికి గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన దూరదృఎష్టి లక్ష్యానికి అనుగుణంగా, నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ఇ టీవల రెండు ప్రభావవంతమైన కార్యక్రమాలను నిర్వహించింది.

శక్తివంత మైన నగరాలైన ఒసాకా మరియు టోక్యోలోని బిజినెస్ మ్యాచ్ మేకింగ్ సెమినార్లు వీటిలో ఉన్నాయి. ఈ సదస్సులు గ్లోబల్ జాబ్ మార్కెట్‌లో భారతీయ అభ్యర్థుల అపారమైన సామర్థ్యాల గురించి సంబంధితు లకు, పరిశ్రమల నాయకులకు తెలియచేయడానికి ఒక కీలక వేదికగా పనిచేశాయి. ఈ సదస్సులకు నైపుణ్యాభివృఎద్ధి, ఆంత్రప్రెన్యూర్ షిప్ మంత్రిత్వశాఖ, విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు భారతదేశంలోని జపాన్ రాయబార కార్యాలయంతో సహా కీలక ప్రభుత్వ సంస్థల నుండి విలువైన మద్దతు లభించింది. ఈ సెమినార్‌లు ప్రత్యేకంగా రెండు ప్రభుత్వాల ముఖ్యమైన కార్యక్రమాల చుట్టూ కేంద్రీకృఎతమై ఉన్నాయి.

ఒసాకాలో జరిగిన కార్యక్రమానికి 40 కంపెనీలతో సహా జపాన్, భారతీయ ఆర్గనైజేషన్స్ తరపున ఒక్కో దాని నుంచి 45 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో ఒసా కా కోబె కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, కాన్సుల్ హెడ్ ఆఫ్ ఛాన్సరీ అనిల్ కుమార్ రాటూరి, జేఐటిఓ డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఇంటర్నేషనల్ అఫైర్స్ డిపార్ట్ మెంట్) మసాటో కుమే, సీఈఓ ఆఫీస్ స్ట్రాటజీ జనరల్ మేనేజర్ నితిన్ కపూర్, ఎన్ఎస్ డిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ అన్షుల్ సింఘాల్ ఉన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓఐఏ డివిజన్ డిప్యూటీ సెక్రటరీ భూపేంద్ర సింగ్, భారత ప్రభుత్వ నైపుణ్యాభివృఎద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ సహకార డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి శృఎతి పాండే కూడా వర్చువల్‌గా చేరారు

## ఎల్అండ్‌టి స్కిల్ ట్రైనింగ్ హబ్‌ను ప్రారంభించిన రాష్ట్రపతి

ముంబై : భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఒడిశాలోని మయూర్‌భంజ్‌లోని తన స్వస్థలమైన పహాద్‌పూర్‌లో ఎల్అండ్‌టి స్కిల్ ట్రైనింగ్ హబ్‌ను ప్రారంభించారు. ఈ చారిత్రాత్మక ఈవెంట్‌లో ఎల్అండ్‌టి నిధులతో కూడిన లాభాపేక్షలేని సంస్థ అయిన ప్రయాస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శ్రీమతి మీనా సుబ్రహ్మణ్యన్, ఎల్అండ్‌టి సీనియర్ అధికారులు మరియు ఒడిశాకు చెందిన లాభాపేక్షలేని ఎస్ఎల్ఎస్ ట్రస్ట్ కూడా పాల్గొన్నారు.ఎల్అండ్‌టి, ఎస్ఎల్ఎస్ ట్రస్ట్‌తో కలిసి ఐదు ఎకరాల స్థలంలో స్కిల్ ట్రైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేసింది. అత్యాధునిక సదుపాయం చెప్పుకోదగ్గ ఐదు నెలల వ్యవధిలో పూర్తి చేయబడింది మరియు ఈ ప్రాంతంలోని వెనుకబడిన యువతకు నిర్మాణ నైపుణ్యాలలో శిక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా వారు స్వావలంబనను పొందగలుగుతారు. దాని ప్రెసిడెంట్ శ్రీమతి ఇతిశ్రీ ముర్ము నేతృఎత్వంలోని ఎస్ఎల్ఎస్ ట్రస్ట్, సమాజంలోని అట్టడుగు వర్గాలకు అవకాశాలను కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తోంది.

ప్రాజెక్ట్ ప్రారంభం గురించి ప్రయాస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శ్రీమతి మీనా సుబ్రమణ్యన్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కేంద్రం జీవిత నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వ వికాసంపై బలమైన దృఎష్టి సారించి, అనుకూలమైన వాతావరణంలో వారి నైపుణ్యాలను నేర్చుకోవడం మరియు అభివృఎద్ధి చేయడంపై పూర్తి దృఎష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. అందుబాటులో ఉన్న నైపుణ్య శిక్షణ ద్వారా నిరుపేద యువతకు సాధికారత కల్పించడం వారి భవిష్యత్తు కోసం పెట్టుబడి మాత్రమే కాదు, ప్రకాశవంతమైన మరియు మరింత సమగ్రమైన రేపటికి వాగ్దానం అని మేము నమ్ముతున్నాము.కార్యకలాపాలు మరియు నిర్వహణతో కూడిన ఈ ప్రాజెక్ట్, ఈ ప్రాంతంలోని గిరిజన యువతకు ఒక ముఖ్యమైన



అవకాశం, వారి తక్షణ పరిసరాలకు మించిన అవకాశాలతో వారిని కలుపుతుంది. అని అన్నారు.

స్కిల్ ట్రైనింగ్ హబ్‌లో అడ్మినిస్ట్రేటివ్-కమ్-ఇన్‌స్టిట్యూట్ భవనం, మల్టీపర్పస్ హాల్, ఇ-లెర్నింగ్ హాల్, డిజిటల్ ట్రైనింగ్ రూమ్, అబ్బాయిలు మరియు బాలికల కోసం ప్రత్యేక హాస్టల్‌లు (ఒక్కొక్కటి 120 మందికి వసతి), భోజన సదుపాయాలతో కూడిన సమకాలీన మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. , వివిధ ట్రేడ్‌ల కోసం యార్డులను ప్రాక్టీస్ చేయండి మరియు పైప్ వెల్డింగ్ నేర్చుకోవడానికి ప్రత్యేక వర్క్‌షాప్.అదనంగా, శిక్షణా కేంద్రం అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికి సాంకేతికతతో కూడిన అత్యాధునిక సిమ్యులేటర్‌లతో అమర్చబడి ఉంటుంది.

## ప్రసూతి - శిశు సంరక్షణ కోసం క్లౌడ్‌నైన్ ఒప్పందం

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రసూతి మరియు శిశు సంరక్షణ కోసం ప్రీమియం బర్నింగ్ సెంటర్ క్లౌడ్‌నైన్, బ్రిటిష్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ ట్రైనింగ్ అకాడమీ, యుకేతో అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. వైద్యుల కోసం ప్రపంచవ్యాప్త శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు భారతదేశంలోని ఆసుపత్రి. ఈ ఒప్పందం బెంగళూరులో సంతకం చేయబడింది మరియు క్లౌడ్‌నైన్‌లోని 12 నగరాల్లోని 29 ఆసుపత్రులలో అమలు చేయబడుతుంది.

ఒప్పందంలో భాగంగా, క్లౌడ్‌నైన్ హాస్పిటల్ మరియు బిపిఐఓ ట్రైనింగ్ అకాడమీ ప్రత్యేకంగా ప్రసూతి శాస్త్రం, పీడియాట్రిక్స్, మరియు ఫీటల్ మెడిసిన్ రంగాలలో శిక్షణా కార్యక్రమాలను బలోపేతం చేయడానికి కలిసి పని చేస్తాయి. క్లౌడ్‌నైన్ హాస్పిటల్స్ ఈ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రసూతి, సంతానోత్పత్తి మరియు పీడియాట్రిక్స్‌లో ప్రత్యేకత కలిగిన తన వైద్యుల శిక్షణలో నిమగ్నమై పెట్టుబడి పెడుతుంది. ఎంఆర్‌సిఓజి మరియు ఎంఆర్‌సిపిహెచ్ పరీక్షల కోసం ఈ ప్రోగ్రామ్ భారతదేశంలో మొదటిసారిగా అందించబడుతోంది. ఈ ఎంఓయు వైద్యులు పీడియాట్రిక్స్ మరియు ప్రసూతి మరియు గైనకాలజీ లో రాయల్ కాలేజ్ పరీక్షలు రాయడానికి వీలు కల్పిస్తుంది. భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో చేరలేకపోయిన దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులందరికీ యుకేలోని రాయల్ కాలేజీలలో సభ్యులుగా ఉండటానికి ఇది మరింత అవకాశాన్ని అందిస్తుంది.

ఈకార్యక్రమంలో యుకే డిప్యూటీ హైకమిషనర్ చంద్రూ అయ్యర్ మాట్లాడుతూ, క్లౌడ్‌నైన్ హాస్పిటల్స్ మరియు ట్రైనింగ్ అకాడమీ మధ్య



ఒప్పందం మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం ఆరోగ్య సంరక్షణ సహకారంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.

బెంగళూరులోని క్లౌడ్‌నైన్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపక ఛైర్మన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, తో మా సహకారం సమగ్ర శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను పెంపొందించడానికి మా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. నిరంతర విద్యపై దృఎష్టి సారించడం ద్వారా. వైద్యులారా, మేము మా సౌకర్యాలలో రోగుల సంరక్షణను మెరుగుపరచడమే కాకుండా విస్తృఎత వైద్య సమాజానికి కూడా దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకున్నామున్నారు.

## వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం హ్యుందాయ్ సమర్థ్




న్యూఢిల్లీ : భారతదేశపు మొట్టమొదటి స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ మరియు దాని ప్రారంభం నుండి అతిపెద్ద ఎగుమతిదారు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భారతదేశంలో వికలాంగుల అవగాహన మరియు ఎనేబుల్ కోసం 'సమర్థ్' చొరవను ప్రారంభించింది. ఈ చొరవ హ్యుందాయ్ యొక్క గ్లోబల్ విజన్ 'ప్రోగ్రెస్ ఫర్ హ్యుమానిటీ'తో సమలేఖనం చేయబడింది, ఇది చలనశీలత శక్తి ద్వారా సమగ్రమైన, ప్రగతిశీల ప్రపంచాన్ని ప్రారంభించాలనే లక్ష్యంతో ఉంది. ఈ చొరవ ద్వారా, హ్యుందాయ్ భారతదేశంలో వికలాంగుల పట్ల మరింత అవగాహన మరియు సున్నితత్వం కలిగిన సమాజాన్ని రూపొందించడంలో సహాయపడాలని లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలో 26.8 మిలియన్లకు పైగా విభిన్న ప్రతిభావంతులతో, వైకల్యాల పట్ల సమాజంలో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని హ్యుందాయ్ అర్థం చేసుకుంది. 'సమర్థ్' ప్రారంభంతో, హ్యుందాయ్ మోటార్ ఇండియా భారీ స్థాయిలో కలుపుకొని మొబిలిటీ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన భారతదేశపు మొదటి ఆటోమొబైల్ కంపెనీ.

హ్యుందాయ్ ఎన్‌జిఓలు మరియు మీడియా నెట్‌వర్క్‌తో భాగస్వామ్యాన్ని సృఎష్టిస్తుంది, అదే సమయంలో హ్యుందాయ్ డీలర్‌షిప్‌లు మరియు నెట్‌వర్క్‌లను మరింత కలుపుకొని పోతుంది. సాంకేతికత, భాగస్వామ్యాలు, ఉత్పత్తి ఆవిష్కరణలు మరియు కథాకథనాలతో, 'సమర్థ్' ప్రపంచాన్ని అందరికీ సమపాళ్లలో ఉండేలా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.'సమర్థ్' చొరవను ప్రారంభించడంపై హెచ్ఎంఐఎల్ ఎండి సిఇఒ మిస్టర్ ఉన్ సూ కిమ్ మాట్లాడుతూ, మేము కేవలం కార్లను తయారు చేయడమే కాదు, భారతదేశాన్ని శక్తివంతం చేయడాన్ని విశ్వసిస్తున్నాము మరియు భారతదేశాన్ని శక్తివంతం చేయడానికి, మేము స్తంభాల క్రింద సామాజిక కార్యక్రమాలను చేపట్టాము. ఆఫ్- ఎర్త్, మొబిలిటీ మరియు హోప్. ఇవి హ్యుందాయ్ యొక్క గ్లోబల్ విజన్ అయిన కొనసాగించు మరియు ప్రోగ్రెస్ ఫర్ హ్యుమానిటీని ప్రచారం చేస్తాయి. సమర్థుడు ఈ నమ్మకానికి నిదర్శనం. భారతదేశంలో వికలాంగుల పట్ల మరింత అవగాహన మరియు సమ్మిళిత సమాజాన్ని సృఎష్టించే దిశగా ఒక అడుగు అయిన సమర్థ్ చొరవను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. మేము వికలాంగుల కోసం మరింత సమానమైన మరియు సున్నితమైన సమాజాన్ని పెంపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము మరియు వారు వారి నిజమైన సామర్థ్యాలను చూడాలని కోరుకుంటున్నామన్నారు.

కొత్త ఇనిషియేటివ్‌ను ప్రారంభించిన సందర్భంగా షారుఖ్ ఖాన్ మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ (హ్యుందాయ్ మోటార్ ఇండియా యొక్క సిఎస్ఆర్ విభాగం) గోస్పోర్ట్స్ ఫౌండేషన్, 15 ఏళ్ల జాతీయ అవార్డు గెలుచుకున్న ఫౌండేషన్ భాగస్వామ్యంతో , పారాలింపిక్స్ కోసం అన్వేషణలో భారతదేశంలోని పారా-అథ్లెట్లకు సంపూర్ణ మద్దతును అందించడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు.

### వాణిజ్య వాహనాల నైపుణ్యంలో

## టాటా మోటార్స్ కొత్త శకానికి నాంది

బ్యాంకాక్ : ప్రపంచంలోని ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారులలో ఒకటైన టాటా మోటార్స్, థాయ్ మార్కెట్‌కు క్లాస్-లీడింగ్ కమర్షియల్ వాహనాలను డెలివరీ చేయడంలో తన అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తోంది. ప్రముఖ గ్లోబల్ ఆటోమోటివ్ డిస్ట్రిబ్యూటర్ అయిన దాని అధీకృఎత డిస్ట్రిబ్యూటర్ ఇంచ్‌కేప్‌తో పాటు కంపెనీ, థాయ్‌లాండ్ అంతటా తన వాణిజ్య వాహనాల అమ్మకాలు మరియు సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది.

ఈ ప్రయత్నం థాయ్‌లాండ్‌లో వాణిజ్య రవాణా యొక్క ప్రకృఎతి దృఎశ్యాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి టాటా మోటార్స్ నిబద్ధతను సూచిస్తుంది టాటా సూపర్ ఏసిఈ , టాటా అల్ట్రా టి 9, టాటా అల్ట్రా టి 14 మరియు ఫ్లాగ్‌షిప్ టాటా ప్రైమా 5038.ఎస్‌తో సహా కొత్త-యుగం ట్రక్కుల యొక్క ఆకట్టుకునే లైనప్‌ను కూడా కంపెనీ ప్రారంభించింది,

టాటా సూపర్ ఏస్: 1-టన్ను పేలోడ్ సామర్థ్యంతో నిరూపితమైన మరియు బహుముఖ వాహనం, ఫుడ్ ట్రక్, ఇ-కామర్స్, ఎఫ్ఎంసిజి మరియు ఇంట్రా-సిటీ లాజిస్టిక్స్ వంటి వివిధ




అప్లికేషన్‌లను పరిష్కరించడం. టాటా అల్ట్రా టి9: ప్రపంచ-స్థాయి అల్ట్రా ప్లాట్‌ఫారమ్ ఆధారంగా, 5-టన్నుల పేలోడ్‌ను అందిస్తోంది, ఇది షార్ట్-హాల్ మరియు ఇంట్రా-సిటీ అప్లికేషన్‌లకు ఖచ్చితంగా సరిపోతుంది పండ్లు కూరగాయలు మరియు ఇ-కామర్స్ వంటి బహుళ అప్లికేషన్‌ల కోసం సాంకేతికత మరియు ఎకానమీ ఆపరేషన్స్ యొక్క ఖచ్చితమైన మిశ్రమం. ఫ్లాగ్‌షిప్ టాటా మోటార్స్ యొక్క భారీ వాణిజ్య వాహనం లాజిస్టిక్స్, ఇండస్ట్రియల్ మరియు కన్‌స్ట్రక్షన్ అప్లికేషన్‌లకు అనువైన సౌలభ్యం, సాంకేతికత మరియు ఫీచర్లను అందిస్తోంది. తన కస్టమర్‌లకు అతుకులు లేని సహాయాన్ని అందించడానికి వ్యూహాత్మకంగా సేల్స్, సర్వీస్ మరియు స్పేర్ పార్ట్‌లతో సహా 13 కస్టమర్ టచ్‌పాయింట్‌ల విస్తృఎత నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుంది.

## రెండు రోజుల నష్టాలకు తెర

### 19,780 ఎగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాలతో ముగిశాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు సూచీలకు కలిసొచ్చాయి. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లు రాణించడమూ సానుకూలంగా నిలిచింది. దీంతో రెండు రోజుల వరుస నష్టాల కు బ్రేక్ పడింది.ఉదయం సెన్సెక్స్ () 65,860.46 దగ్గర లాభాలతో ప్రారం భమైంది. ఇంట్రాడేలో 66,082.36 దగ్గర గరిష్ఠాన్ని, 65,849.17 వద్ద కనిష్ఠా న్ని నమోదు చేసింది. చివరకు 275.62 పాయింట్లు వుంజుకొని 65,930.77 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,770.90 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,829.10-19,754.05 మధ్య కదలాడింది. చివరకు 89.40 పాయింట్లు పెరిగి 19,783.40 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.35 వద్ద నిలిచింది.

సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టైటన్, రిలయన్స్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, మారుతీ, ఎల్అండ్‌టీ, ఎస్‌బీఐ, టీసీఎస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐటీసీ, హెచ్‌యూఎల్ షేర్లు నష్టపోయాయి.

### ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కు ముంబై కమ్మిన్స్ ఇండియా రీడిఫైన్ 2023

## బి-స్కూల్ కేస్ స్టడీ అవార్డు




పూణే, ఇండియా: దేశంలోని ప్రముఖ పవర్ సొల్యూషన్స్ టెక్నాలజీ ప్రొవైడర్‌లలో ఒకరైన కమిన్స్ ఇండియా, ఈరోజు తన ఫ్లాగ్‌షిప్ -స్కూల్ కేస్ స్టడీ పోటీ విజేతలను ప్రకటించింది – రీడిఫైన్ 2023. ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుండి విశేషమైన టీమ్ విజన్ ఇలా ఉద్భవించింది. పోటీ ఛాంపియన్ గౌరవనీయమైన ట్రోఫీ మరియు నగదు బహుమతిని గెలుచుకున్నాడు. ముంబైలోని జైన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ నుండి వచ్చిన టీమ్ కమ్‌బ్యాక్ రన్నరప్ అవార్డును గెలుచుకుంది. రెండు విజేత జట్లు కూడా కమిన్స్ ఇండియా నాయకత్వంతో సుసంపన్నమైన మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లో నమోదు చేయబడతాయి.

'అన్‌లాకింగ్ ది పవర్ ఆఫ్ డిజిటలైజేషన్ ఇన్ ది ఆఫ్టర్‌మార్కెట్' అనే ఇతివృఎత్తంతో, ఈ సంవత్సరం వార్షిక పోటీలో దేశంలోని 18 ప్రీమియర్ -స్కూల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న 938 జట్లలో 3752 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కఠినమైన మూల్యాంకన రౌండ్ల తరువాత, ఆరు ఫైనలిస్ట్ జట్లు ఎంపిక చేయ బడ్డాయి మరియు రెండు రోజుల గ్రాండ్ ఫినాలేలో పాల్గొనడానికి పూణేకు తరలించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సుసంపన్నమైన నాయకత్వ చర్చలు మరియు నెట్‌వర్కింగ్ అవకాశాలు, కమ్మిన్స్ టెక్నికల్ సెంటర్ ఇండియా మరియు కోత్రుడ్ ఇంజిన్ ప్లాంట్‌ల ప్రత్యేక పర్యటనలు ఉన్నాయి మరియు కమ్మిన్స్ ఇండియా ఆఫీస్ క్యాంపస్లో జ్యూరీ మూల్యాంకనం రౌండ్‌తో ముగిసింది.గ్రాండ్ ఫినాలే వేడుకలో, ఫైనలిస్టులు తమ పరిష్కారాలను కమిన్స్ ఇండియా నుండి జ్యూరీ సభ్యుల ప్యానెల్‌కు సమర్పించారు, ఇందులో మానవ వనరుల నాయకురాలు అనుపమ కౌల్ ఉన్నారు; సుబ్రమణియన్ చిదంబరన్, వ్యూహ నాయకుడు; మరియు వివేక్ మాలపాటి, వైస్ ప్రెసిడెంట్, డిస్ట్రిబ్యూషన్ బిజినెస్ యూనిట్ మరియు న్యూ అండ్ రీకాన్ పార్ట్స్ ఆర్గనైజేషన్. ఈ కార్యక్రమం లో సంస్థ సీనియర్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ

## డిప్లొమా ప్రోగ్రామ్‌లు




హైదరాబాద్, : అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ తన బెంగళూరు మరియు భోపాల్ క్యాంపస్‌లలో డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ – ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్. డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ – ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్. డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ – అభ్యసన వైకల్యాలు ఉన్న పిల్లలకు బోధించడం. లపైడిప్లొమా ప్రోగ్రామ్‌లు అందించబడ్డాయి ఈ ఒక-సంవత్సర పార్ట్-టైమ్ ప్రోగ్రామ్, ఎడ్యుకేషన్ డొమైన్‌లో సిద్ధాంతం, ఆన్‌లైన్ మరియు క్యాంపస్‌లో అందించబడుతుంది. సాధారణ పాఠశాల వ్యవస్థలో పనిచేసే ఉపాధ్యాయులు మరియు నిపుణుల సామర్థ్యాలను అభివృఎద్ధి చేయడంలో సహాయపడటానికి మంచి నాణ్యమైన వృఎత్తిపరమైన అభివృఎద్ధి కార్యక్రమాల అవసరాన్ని నెరవేర్చడం ఈ కార్యక్రమం లక్ష్యం.

డిప్లొమా ప్రోగ్రామ్‌లు విద్యా రంగంలో పనిచేసే నిపుణుల కోసం రూపొందించబడ్డాయి. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు-అధ్యాపకులు, ప్రత్యేక అధ్యాపకులు, పాఠశాల నిర్వాహకులు, కనీసం రెండేళ్ల పని అనుభవం ఉన్న పాఠశాల వ్యవస్థతో నిమగ్నమై ఉన్న ప్రభుత్వ/ప్రైవేట్/ఎన్‌జిఓ సంస్థలతో పనిచేస్తున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రతి డిప్లొమా ప్రోగ్రామ్ ఆన్‌లైన్ తరగతులు మరియు ఆన్-క్యాంపస్ భాగాలతో కూడిన బ్లెండెడ్ మోడ్‌లో అందించే ఒక-సంవత్సర పార్ట్-టైమ్ ప్రోగ్రామ్. పాల్గొనేవారు నమోదు చేసుకున్న ప్రదేశంలో (బెంగళూరు/భోపాల్) ఈ క్యాంపస్ తరగతులకు హాజరవుతారు. ప్రతి డిప్లొమా ప్రోగ్రామ్ ఒక్కొక్కటి 12 వారాల వ్యవధి గల నాలుగు సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లను కలిగి ఉంటుంది. పాల్గొనేవారు డిప్లొమా ప్రోగ్రామ్ లేదా వ్యక్తిగత సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లలో చేరే సౌలభ్యాన్ని కలిగి ఉంటారు.అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ అంకుర్ మదన్ మాట్లాడుతూ, అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీలో అందిస్తున్న డిప్లొమా ప్రోగ్రామ్‌లు నేషనల్ పాలసీ ఆఫ్ ఎడ్యుకేషన్, 2020లో ఊహించిన విధంగా చేరిక మరియు ఈక్విటీ లక్ష్యాలను నెరవేర్చడానికి రూపొందించబడ్డాయి. ప్రారంభ బాల్య విద్య, సమ్మిళిత విద్య మరియు అభ్యాస వైకల్యాలు వంటి కీలక అంశాలలో జ్ఞానం, నైపుణ్యాలు మరియు దృఎక్పథంతో ఉపాధ్యాయులు మరియు విద్యా నిర్వాహకులకు అందించండి. పిల్లలు మరియు సహోద్యోగులతో వారి రోజువారీ పరస్పర చర్యలలో అభ్యాసం చేసే ఉపాధ్యాయులు వారి అభ్యాసాన్ని వర్తింపజేయడానికి మరియు వారి అభ్యాసంలో వారిని గందరగోళపరిచే ప్రశ్నలకు సమాధానాలు వెతకడానికి వీలు కల్పించే విధంగా కోర్సులు రూపొందించబడ్డాయి




# తెలంగాణ ఎన్నికల పర్వం

## బ్రిక్స్ ప్లస్ సదస్సుకు ప్రధాని గైర్హాజరు

### ఆ స్థానంలో విదేశాంగ మంత్రి

● ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణపై చర్చకు ఆస్కారం ● ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు భారత్ మద్దతు ● గాజాలో అమాయకుల మరణాన్ని కూడా వ్యతిరేకిస్తున్న భారత్ ● రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని బిజీ బిజీ



న్యూఢిల్లీ బ్రిక్స్ ప్లస్ వర్చువల్ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ గైర్హాజరయ్యారు. ఈ సదస్సులో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై చర్చించేందుకు ప్రధాని తరవున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరైన విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, ఇతర పనులు ఉండటంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ నిరాకరించారు. ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాధినేతలు పాల్గొంటున్నారు. మరోవైపు భారత్ మొదటి నుంచి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. బ్రిక్స్ ప్లస్ గ్రూపులోని దేశాలతో పోలిస్తే భారత్ ఈ వివాదంపై భిన్నంగా స్పందిస్తోంది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ బాంబింగ్ను ఆపాలని భారత్ కోరలేదు. ఇక హమాస్ చర్యలను ప్రస్తావించలేదని ఐరాసలో ఓ తీర్మానంలో ఓటింగ్కు గైర్హాజరైంది. ఇక బ్రిక్స్లోని రష్యా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు బహిరంగగానే ఇజ్రాయెల్ను తప్పుపట్టాయి. దక్షిణాఫ్రికా టెల్ అవీవ్ నుంచి తన రాయబారిని వెనక్కి పిలిపించింది. మరోవైపు ఇజ్రాయెల్ బాంబింగ్ను ఆపాలని ఐరాస భద్రతా మండలిలో తీర్మానం చేయాలనే డిమాండ్లు వస్తున్న సమయంలో బ్రిక్స్ మీటింగ్ జరగనుండటం గమనార్హం. పీ-5 దేశాలను ఈ తీర్మానం కోసం ఒత్తిడి చేసేందుకు ఈ సమావేశం జరగనుంది.

ఇక గాజాలో మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామాల కోసం అంతర్జాతీయ సమాజం చేస్తోన్న ప్రయత్నాలను ఐరాసలో నేడు భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా న్యూఢిల్లీ వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, శాంతియుత పరిస్థితులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఈ సంక్షోభంలో కాల్పుల విరమణపై ఒప్పందానికి వచ్చేందుకు ఇజ్రాయెల్-హమాస్ మరింత దగ్గరవుతున్నాయి.

ఈ విషయాన్ని అమెరికాలోని అధికారిక వర్గాలు ఇప్పటికే ధ్రువీకరించాయి. తాజాగా హమాస్ రాజకీయ విభాగాధిపతి హనియా కూడా డీల్కు అత్యంత దగ్గర్లో ఉన్నామని నేడు ప్రకటించిన విషయం తెలిసిందే.

## దావూద్ గ్యాంగ్ పేరిట మోడీ, యోగికి బెదిరింపులు

● హత్య చేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్స్ ● అప్రమత్తమైన అధికారులు ఓ వ్యక్తి అరెస్టు ● వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు

న్యూఢిల్లీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ , యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ను హత్య చేస్తామని ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్కు మంగళవారం బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఫోన్ చేసిన వ్యక్తి తనను తాను మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం గ్యాంగ్ సభ్యుడిగా చెప్పుకొన్నాడు. ఈ నాయకుల హత్యకు పథకం వేయాల్సిందిగా గ్యాంగ్ తనను కోరిందని పేర్కొన్నాడు. అదే సమయంలో ముంబయిలోని జేజే ఆస్పత్రిని కూడా పేల్చేస్తానని హెచ్చరించాడు. ఈ కాల్తో అప్రమత్తమైన పోలీసులు కాల్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి ఇంటరాగేషన్ చేస్తున్నారు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రధాని మోదీకి ప్రాణహాని తలపెడతామని బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల క్రికెట్ ప్రపంచకప్ సమయంలో కూడా ప్రధానిని హత్య చేస్తామని.. గుజరాత్లోని అహ్మదాబాద్ స్టేడియంను పేల్చివేస్తామని ముంబయి పోలీసులకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అంతేకాదు.. సదరు దుండగుడు రూ. 500 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అప్పటికే దాడికి తమ మనుషులు రంగంలోకి దిగారని బెదిరించాడు. వీటిపై దర్యాప్తు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ సదరు మెయిల్స్ ఐరోపా నుంచి వచ్చినట్లు గుర్తించింది. ఇక ఈ ఏడాది ఆగస్టులో కేరళ పర్యటన సందర్భంగా ప్రధానిపై ఆత్మాహుతి దాడి చేస్తామని బెదిరింపులు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. తన పొరుగింటి వ్యక్తిని, తన మిత్రుడిని కేసులో ఇరికించడానికే అతడు ఇలా చేసినట్లు తర్వాత గుర్తించారు.

## ముంబయి పేలుళ్లకు 15ఏళ్లు

● లష్కరేను ఉగ్రసంస్థగా ప్రకటించిన ఇజ్రాయెల్ ● భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ప్రకటన

దిల్లీ: భారత వాణిజ్య రాజధాని ముంబయి లో భీకర ఉగ్రదాడి జరిగి 15 ఏళ్లు కావొస్తోంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మారణహోమానికి కారణమైన లష్కరే తోయిబాను ఉగ్ర సంస్థగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత్లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. లష్కరే తోయిబాను ఉగ్ర సంస్థల జాబితాలో చేర్చుతున్నాం. దీని కోసం భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అభ్యర్థన రాకపోయినప్పటికీ.. ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం అవసరమైన అధికారిక ప్రక్రియను మేం పూర్తిచేశాం. లష్కరే తోయిబా ఓ భయానక ఉగ్ర సంస్థ. భారత పౌరులతో పాటు వందలాది మందిని ఈ సంస్థ పొట్టనబెట్టుకుంది. 2008 నవంబరు 26న ఈ ఉగ్ర సంస్థ చేపట్టిన క్రూరమైన దాడి తాలుకూ భయాలు ఇంకా మన గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి అని ఇజ్రాయెల్ ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలో నరమేధానికి పాల్పడిన హమాస్ను అంతమొందించేందుకు గాజాలో ఇజ్రాయెల్ భీకర పోరు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో హమాస్ను ఉగ్ర సంస్థగా ప్రకటించాలని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి భారత్ను కోరారు. ఆ తర్వాత కొన్నాళ్లకే.. లష్కరే తోయిబాను ఉగ్ర సంస్థగా ప్రకటిస్తూ ఇజ్రాయెల్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరో తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు.. నవంబర్ 26, 2008 సాయంత్రం కొలాబా సముద్రతీరం నుంచి ముంబయిలోకి చొరబడ్డారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయి ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ రైల్వే స్టేషన్, తాజ్ హోటల్, నారిమన్ లైట్ హౌస్.. ఇలా వరుసగా 12 చోట్ల ఏకధాటిగా బాంబుల మోత మోగించారు. దాదావు 60 గంటల పాటు సాగిన ఆ మారణహోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృుతుల్లో భారతీయులతో పాటు మరో 14 దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. ఇందులో నలుగురు ఇజ్రాయెల్ దేశస్థులున్నారు.

## 85 సీట్లతో కాంగ్రెస్ పార్టీకి అధికారం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః 85 సీట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ తెలిపారు. మంగళవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...కామారెడ్డిలో కేసీఆర్, సిరిసిల్లలో కేటీఆర్ ఓటమి ఖాయం. రెండు సార్లు అబద్ధాలతో కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. 9.98 లక్షల గిరిజనుల జనాభా.. 12 శాతం రిజర్వేషన్ అని కేసీఆర్ మోసం చేశారు. గోండు, కోయలను, గిరిజనులను, లంబాడీలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసింది. వన్ సైడ్‌గా కేసీఆర్‌ను ఓడించబోతున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. 24 లక్ష పోడు పట్టాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కేసీఆర్ నువ్వెంత మందికి పోడు పట్టాలిచ్చావ్. తప్పుడు నివేదికలతో కేసీఆర్ గిరిజనులను మోసం చేస్తున్నాడు. ఉద్యోగాల భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశాడు. మళ్లీ సిగ్గులేకుండా నిరుద్యోగులతో కేటీఆర్ మీటింగ్ పెట్టాడు. అన్నివర్గాల ప్రజలకు కేసీఆర్ పాలనలో మోసమే జరిగింది. కేసీఆర్ ఓట్ల దొంగ. ఇరిగేషన్ ప్రాజెక్టుపై లక్ష కోట్లు దోచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది అని బెల్లయ్య నాయక్ పేర్కొన్నారు.

## మోసం చేసే పార్టీలు మనకొద్దు

● ఓటు బలంతో తిప్పికొడదాం ● కరోనా టైంల కాంగ్రెస్ ఎక్కడుంది ● ఎన్నికలంటే మూడు రోజుల పండుగ కాదు ● అది ఐదేళ్ల జీవితం ● విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్ ● ప్రచార సభల్లో ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు పిలువునిచ్చారు. మాయమాటలతో వచ్చిన పార్టీలను తమ ఓటు బలంతో తిప్పికొట్టాలని అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన ఎన్నికల ప్రచార సభలలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి హరీష్ రావు ప్రసంగిస్తూ ఎన్నికలు అంటే మూడు రోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్, మన అభివృ‌ద్ధి అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక హుస్నాబాద్ వంటి అనేక ప్రాంతాలు రాష్ట్రంలో ఎంతో అభివృ‌ద్ధి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ఎంతో మంది వచ్చి వెళ్లారు, నీళ్ళు ఇవ్వలేదు, రోడ్లు ఇవ్వలేదని మంత్రి మండిపడ్డారు.

అన్ని రంగాల్లో నేడు తెలంగాణ రాష్ట్రం అభివృ‌ద్ధి చెందుతున్నదని అన్నారు.విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్ను, రికాం లేకుండా గెలిపించాలి అని మంత్రి హరీశ్ రావు ప్రజలను కోరారు. అందుబాటులో అన్ని మార్గాల ద్వారా నీళ్లు వస్తున్నాయని అన్ని గ్రామాలకు మహిళా భవనాలు పూర్తి చేశామన్నారు.కరోనా వచ్చిన నాడు ఎవరు రాలేదని ,కాంగ్రెస్ వాళ్లు ఎక్కడ ఉన్నరని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి కర్ణాటకలో మోసం చేశారని ,వాళ్ల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే కైలాసం ఆటలో పాము మింగినట్టేనని ఆరు గ్యారెంటీలు ఏమో గానీ, ఆరు నెలలకు ఒక్కరు సీఎం అవుతారన్నారు. పొన్నం ప్రభాకర్ పెద్ద పెద్ద పోస్టర్లు వేశారని ,వాళ్ల దాంట్లో ఉన్న దానికంటే మన మేనిఫెస్టో ఎంతో మంచిదన్నారు. బీజేపీ వాళ్లు కరెంట్కు మీటర్లు అంటే, కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ అంటున్నారు. విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్ ను, విరామం లేకుండా గెలిపించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్టేనని, ఎమ్మెల్యేగా సతీష్ ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఇక చరిత్ర పుస్తకాల్లో రామాయణ, మహాభారత పాఠాలు

● ఎన్‌సీఈఆర్‌టీ కీలక సిఫార్సులు ● తరగతి గదుల గోడలపై రాజ్యాంగ పీఠిక ● పాఠ్యాంశాలుగా స్వాతంత్ర్య సమరయోధుల పాఠాలు ● నాలుగు భాగాలుగా చరిత్ర వర్గీకరించి బోధన




న్యూఢిల్లీ సాంఘిక శాస్త్రంలోని చరిత్ర అంశాన్ని నాలుగు భాగాలుగా విభజించాలని ఎన్సీఈఆర్టీ సిఫార్సులు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో క్లాసిక్ పీరియడ్ కింద రామాయణ, మహాభారతాలను బోధించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. పాఠశాల పాఠ్యపుస్తకాల్లో మార్పులు చేర్పుల విషయంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ కమిటీ కీలక సిఫార్సులు చేసింది. చరిత్ర పుస్తకాల్లో రామా యణం , మహాభారతం వంటి ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా చేర్చా లని ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు తరగతి గదుల్లోని గోడలపై రాజ్యాంగ పీఠికను స్థానిక భాషల్లో రాయాలని ఎన్సీఈఆర్టీ కమిటీ సూచించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాంఘిక శాస్త్రానికి సంబంధించి ఎన్సీఈఆర్టీ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ.. ఈ సబ్జెక్టులోని పాఠ్యాంశాల్లో పలు మార్పులను ప్రతిపాదించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం సాంఘిక శాస్త్రంలో ఉన్న చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలుగా విభజించారు. అయితే, మన చరిత్రను నాలుగు భాగాలుగా విభజించాలని ప్యానెల్ సిఫార్సు చేసింది. క్లాసిక్ పీరియడ్ (సంప్రదాయ చరిత్ర), మధ్య యుగం, బ్రిటిష్ కాలం, ఆధునిక భారతం.. ఇలా నాలుగు భాగాలుగా వర్గీకరించి చరిత్రను బోధించాలి. క్లాసిక్ పీరియడ్లో రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు, పురాణాలను చేర్చాలి. రాముడంటే ఎవరు? ఆయన ఉద్దేశాలు ఏంటీ?అనేది విద్యార్థులు తెలుసుకోవాలి. ఇతిహాసాల గురించి విద్యార్థులు కొంతవరకైనా తెలుసుకోగలగాలి అని ఈ కమిటీ ఛైర్మన్ సీఐ ఐజాక్ వెల్లడించారు. ఇక, చరిత్ర పుస్తకాల్లో భారతీయ రాజుల పాలనకు మరింత ఎక్కువగా స్థానం కల్పించాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల గురించి పాఠాలను చేర్చాలని పేర్కొంది. ఇక దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో తరగతి గదుల గోడలపై రాజ్యాంగ పీఠికను రాయాలని ప్రతిపాదించింది. పాఠ్య పుస్తకాల్లో ఇండియా బదులు భారత్ పేరును ఉపయోగించాలని ఇటీవల ఈ కమిటీ సిఫార్సులు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. చరిత్ర పాఠ్యాంశాల్లో కమిటీ సిఫార్సుల గురించి మీడియాలో వచ్చిన కథనాలపై ఎన్సీఈఆర్టీ స్పందించింది. పాఠ్యపుస్తకాల్లో కొత్త సిలబస్ రూపకల్పన ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఈ వివరాలు ఇప్పుడే వెల్లడించలేం అని వెల్లడించింది. ప్యానెల్ సిఫార్సులకు ఎన్సీఈఆర్టీ నుంచి ఇంకా ఆమోదం లభించలేదు.

## కాంగ్రెస్‌కు డిఎంకె మద్దతు

● తమిళనాడు తరహాలోనే పొత్తు ● తెలంగాణ సీఎంతో మిత్రభేదం ● కృతజ్ఞతలు తెలిపిన టిపిసిసి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్కు గడువు సమీపిస్తోన్న కొద్దీ ప్రచార జోరు పెరుగుతోంది. ప్రధానంగా కాంగ్రెస్ ,అధికార టీఆర్ఎస్ల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లుగా మారింది. అధికారం సాధించడానికి ఆ రెండు పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఫలితంగా తెలంగాణ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ప్రజలు దృుష్టి సారించారు.అన్ని ప్రధాన పార్టీలు జనంలోకి వెళ్లాయి. ఇంటింటినీ పలకరిస్తోన్నాయి. రోడ్ షోలు, బహిరంగ సభలతో హోరెత్తిస్తోన్నాయి. ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరుకుంది. తెలంగాణలో ఈ నెల 30వ తేదీన పోలింగ్ నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల కమిషన్. ఒకే విడతలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరగనున్నది. తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, మిజోరంలల్లో అదే రోజు ఓట్లను లెక్కిస్తారు. ఇప్పటికే ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మిజోరంలో పోలింగ్ ముగిసింది.ఎన్నికల ప్రచారంలో తీరిక లేకుండా ఆయా పార్టీల నేతలందరూ గడువుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ పార్టీల నేతలైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జీ .కిషన్ రెడ్డి, డాక్టర్ కే లక్ష్మణ్.. ఇలా సీనియర్లందరూ జిల్లాస్థాయిలో సుడిగాలి పర్యటనలను నిర్వహిస్తోన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ఇలా జాతీయ స్థాయి నేతలు రంగంలోకి దిగారు.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం లభించింది. కాంగ్రెస్ పార్టీకి తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే తన మద్దతును తెలిపింది. జాతీయ స్థాయిలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు ఉన్నది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీలు కలిసే పోటీ చేశాయి. విజయం సాధించాయి. ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.

అదే విధానాన్ని తెలంగాణలోనూ అనుసరించింది డీఎంకే. తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలువు కోసం తమ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పని చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. భారీ మెజారిటీతో గెలిపించేలా క్షేత్రస్థాయిలో ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని సూచించారు.నిజానికి జాతీయ స్థాయిలో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు కోసం గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, పలుమార్లు స్టాలిన్తో భేటీ అయ్యారు. స్వయంగా చెన్నైలోని ఆయన నివాసానికీ వెళ్లారు. అక్కడే భోజనం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడి కూటమిని కట్టే ప్రయత్నాల్లో భాగంగా ఆయనతో చెలిమి కొనసాగించారు.ఇప్పుడు తెలంగాణ వరకు వచ్చేసరికి పరిస్థితి తలకిందులైంది. పొత్తు ధర్మాన్ని పాటించారు స్టాలిన్. కేసీఆర్తో ఉన్న చెలిమి కంటే కాంగ్రెస్తో ఉన్న పొత్తుకే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ కంటే కూడా కాంగ్రెస్ పార్టీ గెలువునకే తాము పని చేస్తామని స్టాలిన్ ప్రకటించారు. తమ పార్టీకి మద్దతు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ సీఎం స్టాలిన్కు కృుతజ్ఞతలు తెలియజేసింది. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ అకౌంట్లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేసింది. సమ్మిళిత భారత్ కోసం ఉమ్మడిగా కలిసి పోరాడామని పిలువునిచ్చింది.

## పోల్ మేనేజ్‌మెంట్‌లో బీఆర్ఎస్ ముందంజ

● బూత్ స్థాయి కమిటీలతో అప్రమత్తం ● ఎక్కడా నిర్లక్ష్యం జరగకూడదని కెసిఆర్ దిశా నిర్దేశం ● కనీసం 15 సీట్లలో పోటీ నువ్వా నేనా అనే విధంగా ఉన్నట్టు అంచనా ● ఆ స్థానాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశాలు ● ఇప్పటికే గ్రామస్థాయిలో సైతం సమావేశాలు నిర్వహించిన పాలకపక్షం ● 1000 నుంచి 5000 ఓట్లలోపు మెజార్టీతో గెలిచే స్థానాలపై ఫోకస్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సమయం దగ్గరపడుతోంది. వచ్చే మంగళవారంతో ప్రచారానికి తెరపడనుంది. అప్పటి నుంచి అన్ని పార్టీలకు పోల్ మేనేజ్మెంట్ కీలకం కానుంది. నువ్వా నేనా అనే విధంగా ఉన్న నియోజకవర్గాల్లో పోల్ మేనేజ్మెంట్ చాలా కీలకం అవుతుంది. అందుకే అభ్యర్థులు ఇప్పటి నుంచే బూత్ స్థాయి కమిటీలు వేస్తున్నారు. గ్రామస్థాయి నాయకులను అప్రమత్తం చేస్తున్నారు. పోలింగ్ కు ముందు రోజు ఓటర్లను డబ్బులు, లిక్కర్ తో ప్రలోభపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. పోల్ మేనేజ్మెంట్ లో బీఆర్ఎస్ ముందున్నట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అభ్యర్థులు ఇప్పటికే గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించారు. గ్రామస్థాయి నాయకులను సిద్ధం చేశారు. ఓటర్ల మొబిలైజేషన్, ఓటర్లతో ఓటు వేయించే బాధ్యతను గ్రామ స్థాయి నాయకులకు అప్పగించారు. సాధారణంగా అధికార పార్టీ నాయకులకు పోల్ మేనేజ్మెంట్ కాస్త సులభంగా ఉంటుంది. ఎందుకంటే వారికి తెలిసిన అధికారులు, పోలీసులు ఉంటారు. అయితే అన్ని చోట్ల అధికార పార్టీకి పోల్ మేనేజ్మెంట్ సులభం కాదని అభిప్రాయం కూడా లేకపోలేదు. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ కు గ్రామస్థాయిలో పటిష్ఠమైన కేడర్ లేదు. అప్పట్లో వారి పోల్ మేనేజ్మెంట్ కూడా బలహీనంగా ఉండేది. అయినప్పటికీ బలమైన వేవ్ తో అధికారంలోకి వచ్చింది. కానీ బీఆర్ఎస్ 2018లో అద్భుతమైన పోల్ మేనేజ్మెంట్ తో ముందుకెళ్లి విజయం సాధించింది. ఇప్పుడు కూడా పోల్ మేనేజ్మెంట్ సరిగా నిర్వహించి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తోంది. ఇటు కాంగ్రెస్, బీజేపీలు పోల్ మేనేజ్మెంట్ లో వెనకబడ్డాయి. చాలా మంది కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో హస్తం గాలి వీస్తుందని పోల్ మేనేజ్మెంట్ నిర్లక్ష్యం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇది ఆ పార్టీని దెబ్బ కొట్టే అవకాశం ఉంది. కొంత మంది కాంగ్రెస్ అభ్యర్థులు పోల్ మేనేజ్మెంట్ జాగ్రత్తగా చేస్తున్నా,మరి కొందరు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 నుంచి 15 స్థానాల్లో తీవ్రంగా పోటీ ఉంది. ఇక్కడ 1000 నుంచి 5000 వేల ఓట్ల తేడాతో గెలిచే అవకాశం ఉంది. ఇక్కడ ప్రతీ ఓటు కీలకం కానుంది. ఇలాంటి చోట పోల్ మేనేజ్మెంట్ సరిగా చేసిన వారు విజయం సాధించే అవకాశం ఉంది. ఇప్పటికే పోల్ మేనేజ్మెంట్ కు సంబంధించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ జిల్లా నాయకత్వాలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## కేటీఆర్‌పై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

తెలంగాణ బ్యూరోప్రతినిధి : హైదరాబాద్: మంత్రి కేటీఆర్ ప్రచార తీరుపై ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ భవనాల్లో కేటీఆర్ ఇంటర్వ్యూలు, న్యూస్ పేపర్‌లో తప్పుడు ప్రకటన ఇవ్వడంపై కాంగ్రెస్ కంప్లైంట్ చేసింది. మూడు రోజుల పాటు కేటీఆర్‌ను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ భవనం (టి హబ్)లో విద్యార్థులు, యువతతో కేటీఆర్ మీటింగ్ పెట్టి ప్రచారం చేయడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల ప్రచారం చేయడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఫిర్యాదులో కాంగ్రెస్ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రావును కాంగ్రెస్ బృందం కలిసింది. కాంగ్రెస్ కంప్లైంట్ నేపథ్యంలో కేటీఆర్‌పై చర్యలకు తీసుకునేందుకు ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ నేతల ఇళ్లపైనే ఈడీ, ఐటీ దాడులా?

### పీసీసీ అధ్యక్షుడు రేవంత్



హైదరాబాద్: చీకటి మిత్రుడు కేసీఆర్ కోసం ప్రధాని మోదీ కృుషి చేస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), ఆదాయపన్ను శాఖ (ఐటీ)లను కాంగ్రెస్ నేతల ఇళ్లపైకి మోదీ పంపిస్తున్నారని ఎక్స్ (ట్విటర్) వేదికగా రేవంత్ ఆరోపణలు చేశారు. వివేక్ ఇంటిపై ఐటీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా. మీ కుతంత్రాలు కాంగ్రెస్ గెలువును ఆపలేవు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఇల్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి హైదరాబాద్లోని సోమాజిగూడ, మంచిర్యాలలోని ఆయన నివాసాలతో పాటు బేగంపేటలోని వివేక్ కార్యాలయంలోనూ సోదాలు జరిగాయి. సోమాజిగూడలోని నివాసంలో 4 గంటల పాటు తనిఖీలు కొనసాగాయి. వివేక్ సంస్థల్లోకి రూ. 8కోట్లు చేరాయనే అంశంపై ఐటీ అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది.

## విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పద్మిని (లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం విశ్రాంత అధ్యాపకులు, తిరుపతిలోని ఎస్వీ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మాజీ ప్రిన్సిపాల్) హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛా భారతదేశం కోసం స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి వివరించారు మరియు భారతదేశ స్వాతంత్ర్యం వైపు ప్రజలను ప్రేరేపించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషించాయని, ప్రజలలో పఠన అలవాట్లను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు ఈ రోజుల్లో ఎలక్ట్రానిక్ , డిజిటల్ వనరుల ప్రభావంతో పఠన అలవాట్లు క్షీణించాయి సరైన అంశాన్ని ఎంపిక చేయడం నుండి పరిశోధనపై పరిశోధన స్కాలర్లు, మార్గదర్శకులకు ఆమె కొన్ని విలువైన విషయాలు తెలియచేసారు.

విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా ఎస్ వి కోటా రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యలో విఐటి-ఎపి యూనివర్శిటీ లైబ్రరీ పాత్రను తెలియచేస్తూ యెన్ఐఆర్ఎఫ్ వంటి జాతీయ స్థాయి ర్యాంకింగ్స్లో విశ్వవిద్యాలయం యొక్క అభివృ‌ద్ధి చెందుతున్న పాత్రను కూడా తెలియచేశారు.

యూనివర్సిటీ లైబ్రేరియన్ డా సిహెచ్. వీరాంజనేయులు ప్రింట్, ఈ-జర్నల్స్ సబ్స్క్రిప్షన్లు, విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించి లైబ్రరీలో అందుబాటులో ఉన్న వివిధ ఈ-పుస్తకాలపై మాట్లాడారు.

చివరిగా డా వినిత్ సరోహా (కస్టమర్ కన్సల్టెంట్, ఎల్సేవియర్ సైన్స్ డైరెక్ట్ ) ద్వారా ఇ-బుక్స్, ఇ-జర్నల్స్ , ఇ-డేటాబేస్ల పరంగా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, ఫ్యాకల్టీ సభ్యులకు ఓరియెంటేషన్ సెషన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కొందరు ఖాకీలు పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారు

**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : అధికార పార్టీ నేతల తొత్తులుగా మారిన కొందరు ఖాకీలు పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మగళవారం టీడీపీ కార్యాలయంలో లోకేష్ మీడియాతో మాట్లా దుతూ మంత్రాలయం నియోజకవర్గం కోసిగి ఐటీడీపీ అధ్యక్షుడు షేక్.హుస్సేన్ బాషాపై ఎస్ఐ విచక్షణా రహి తంగా దాడి చేసి గాయపరిచారు.

టీడీపీ అంటే అంత ఇష్టమా అని ఎస్ఐ సతీష్ కుమార్ దుర్భాషలాడటం, స్టేషన్కి పిలిచి కొట్టడం దారుణం. అంబులెన్స్ డ్రైవర్గా పనిచేస్తున్న హుస్సేన్ బాషాను రోగిని ఆస్పత్రికి తీసుకెళ్లాలని అబద్ధం చెప్పి పోలీసులు స్టేషన్కు తీసుకెళ్లారు.

హుస్సేన్ బాషాకు పార్టీ అండగా ఉంటుందని నారా లోకేష్ భరోసా కల్పించారు.

## జైలుకు వెళ్లకుండా ఉండేందుకే
# కేంద్రానికి జగన్ మద్దతు

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో 440కి పైగా మండలాల్లో కరవు ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణా జలాల పునఃపంపిణీ గెజిట్ నోటిఫికేషన్కు వ్యతిరేకంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విజయవాడలో 30గంటల నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దీక్షకు నారాయణతో పాటు మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, దేవినేని ఉమా మహేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడిపోతున్నారని విమర్శించారు. అయితే కరవు తీవ్రతను తక్కువగా ఉందనేలా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. నీటి కొరతతో ప్రాజెక్టులు ఎండిపోయాయన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించడంలో సీఎం విఫలమయ్యారని విమర్శించారు. కేసుల భయంతో ఆయన ప్రశ్నించడం లేదన్నారు. ప్రజలు భారీ మెజారిటీతో వైసీపీని గెలిపిస్తే ప్రజా సమస్యలు పార్లమెంటులో లేవనెత్తడంలో ఆ పార్టీ విఫలమైందని ఆరోపించారు. జైలుకు వెళ్లకుండా ఉండేందుకే కేంద్రానికి జగన్ మద్దతు పలుకుతున్నారన్నారు. జగన్ దిల్లీకి వెళ్లేది రాష్ట్ర సమస్యలు పరిష్కారం కోసం కాదని.. కేసులు మాఫీకే కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

**జగన్ది తుగ్లక్ పాలన : మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు**

కృష్ణాజలాల పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తీరని అన్యాయం చేసిందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ధ్వజమెత్తారు. మిగులు జలాల్లో ఒక్క టీఎంసీ నీరు కూడా మనకు కేటాయించక పోవడం వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. ఏపీకి ఇంత అన్యాయం జరుగుతున్నా సీఎం జగన్ కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాగునీటి కొరత తీవ్రంగా ఉందని.. పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో తెలియదన్నారు. మిగతా ప్రాజెక్టుల పరిస్థితి అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోందన్నారు.



**444 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలి : దేవినేని ఉమ**

ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో కరవు పరిస్థితులు దాపురించాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సీఎం జగన్కు వ్యవసాయం పట్ల అవగాహన లేదని విమర్శించారు. తక్షణమే 444 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంలో వైసీపీ విఫలమైందన్నారు. భవిష్యత్తులో కరవు పరిస్థితిపై అన్ని పార్టీలతో కలిసి పోరాడతామని చెప్పారు.

## సీఎం జగన్‌కు
# రోజులు దగ్గర పడ్డాయి

**బీజేపీ ఎంపీ సీఎం రమేష్**



కడప, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవిని అరెస్టు చేసిన విధానంపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. కడప సెంట్రల్ జైల్లో బీటెక్ రవిని సీఎం రమేష్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 14న బీటెక్ రవిని కిడ్నాప్ చేసి పోలీసులు చంపేయాలనుకున్నారు. పేరుకు యువగళం పాదయాత్ర కేసుగా చూపించారు. కడప నగర శివార్లలో వాహనంలో నుంచి దింపి పోలీసు వాహనంలో మూడు గంటల పాటు తిప్పారు. ఆ తర్వాత పాడుబడ్డ భవనంలోకి తీసుకెళ్లి నిజం చెప్పకపోతే చంపేస్తామని బీటెక్ రవిని బెదిరించారు. బ్రతికి ఉంటే కదా నువ్వు పులివెందులలో పోటీ చేసేది. పులివెందులలో అంత పెద్ద ఆఫీస్ ఎందుకు పెట్టావు?, సునీతమ్మ, లూథ్రాలు ఏమైనా చేస్తామని చెప్పారా? అంటూ బీటెక్ రవిని పోలీసులు బెదిరించారని ఆరోపించారు.

# రాజకీయ విధ్వంసానికి పాల్పడుతున్నారు

**వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు**



న్యూఢిల్లీ, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడంతో వైసీపీ అగ్రనేతలు తట్టుకోలేకపోతున్నారని, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాటల కంటే సాక్షిలో రాసిన రాతలు రోతగా ఉన్నాయని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతల వ్యాఖ్యలను కోర్టు సుమోటోగా తీసుకొని కేసు ఫైల్ చేయాలన్నారు. న్యాయ వర్గాల్లో విస్మయం అని రాశారని, సాక్షి ఇష్టానుసారంగా రాయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి అనుకూలంగా కేసు వస్తే ఒక రకంగా, లేదంటే మరో రకంగా మాట్లాడుతారని విమర్శించారు. లక్ష్మీపార్వతి ఇప్పుడు ఆమె లేఖలో జగన్పై కోర్టుకు వెళ్తే ఎంత ఖర్చు అవుతుందో రాస్తారా? అని రఘురామ ప్రశ్నించారు. చంద్రబాబుకు గతంలో ఏసీబీ కోర్టు రిమాండ్ ఇచ్చిందని, అప్పుడు వైసీపీ నేతలు స్వాగతించారని, ఇప్పుడు హైకోర్టు బెయిల్ ఇస్తే ఏడుస్తున్నారని, ఇక నుంచి వైసీపీకి అన్ని ఏడుపులు ఉంటాయని రఘురామ అన్నారు. ఏపీలో దొంగఓట్ల లొల్లి ఢిల్లీకి చేరిందని, అనంతపురంలో ఒక టీడీపీ నేత ఓటు తీసేశారని, రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ఓట్లు తీసేస్తున్నారని రఘురామ ఆరోపించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎవరు వైసీపీకి ఓటు వేయరో తెలుసుకుని వారి ఓట్లు తొలగిస్తున్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారిని సైతం వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని, సీఎం జగన్ రాజకీయ విధ్వంసంకు పాల్పడుతున్నారని, కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రఘురామ సూచించారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ పోవాలి బిజెపి రావాలి

- తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు
- వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిన టిఆర్ఎస్‌ను ఓడించాలి
- ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పారు
- గెలిపిస్తే ప్రజాసేవ చేస్తా : జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అధికారం నుండి బీఆర్ఎస్ పోయి భారతీయ జనతా పార్టీ రావాలని కేంద్ర మాజీ మంత్రి ఆంధ్ర ప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మంగళవారం బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రధానంగా నిరుద్యోగులు ప్రభుత్వ వైఖరి పై ఆగ్రహంతో ఉన్నట్లు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆసియాలో అతిపెద్ద ఖాళీగా పేరు అందిన కే.పి.హెచ్.బీ 6, 9 పేజీల్లో, వసంత్ నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి పాదయాత్రను ప్రారంభించిన బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఎన్నికలలో భాగంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ, జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఆనంతరం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా ఆమె మాట్లాడుతూ తన తండ్రి పాదాల వద్ద నుండి మాట్లాడడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. నరేంద్ర మోడీ దేశంలో అవినీతి లేని పరిపాలన సాగిస్తున్నారని అలాంటి నాయకుడు సమక్షంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే గురించి మాట్లాడుతూ ఇక్కడ చాలా సమస్యలు ఉన్నాయని,రేషన్ కార్డులు, నీటి సమస్య,డ్రైనేజీ సమస్య,వంటివి చాలా ఉన్నాయని అన్నారు.కూకట్పల్లి నియోజకవర్గం మొత్తం కబ్జా చేశారు.కూకట్ పల్లి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కే సాధ్యమవుతుందని చెప్పారు.బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ గుర్తు మీద వేసి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా (అర్బన్) అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, శ్రీకర్ రావు, ప్రితం రెడ్డి, ఎ.సూర్య రావు, బిజెపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ షాజహాన్, జనసేన నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, జనసేన నాయకులు,డివిజన్ నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కనువిందుగా కార్తీక వనభోజనాలు

- ఎస్ఆర్ నగర్ బిసి వెలమ సంఘం సారథ్యంలో ఆద్యంతం ఆహ్లాద భరితం
- ముఖ్య అతిథిగా హాజరైన సూర్య దినపత్రిక అధినేత నూకారపు సూర్యప్రకాశరావు
- వందలాది మందితో కళకళలాడిన సంజీవయ్య పార్క్







కార్తీక మాసంలో ప్రతి ఇల్లూ ఓ గుడిగా, ప్రతి గుడీ ఓ పుణ్యక్షేత్రంగా మారిపోతుంది. అంతేకాదు.. ఏడాదిలో ఎప్పుడు కుదిరినా కుదరకున్నా బంధువులను, ఆప్తమిత్రులను కలిసి వారితో సమయం గడిపేందుకు కార్తీక వనభోజనాలు మంచి ఆటవిడుపు. పూర్వం సూతమహర్షి ఆధ్వర్యంలో నెమిశారణ్యంలో మునులందరూ వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నట్లు కార్తీకపురాణం చెబుతోంది. అలా పూర్వం ఆ మహర్షులు ఆచరించిన కార్తీక వనభోజనాల ఆ కార్యక్రమాన్ని ఇప్పటికీ మనందరం ఏర్పాటు చేసుకుంటున్నాం. నలుగురితో కలిసి మెలిసి సంతోషంగా వేడుకలు జరుపుకొంటూ ఆనందిస్తున్నాం. ప్రత్యేకించి ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లో కార్తీక వన భోజనాలు సమీప ఉద్యానవనాలలో, తోటల్లో, నదీ ప్రాంతాలు, సముద్ర తీర ప్రాంతాల్లో







జరుపుకుంటారు. వనభోజనాలు మనలోని కళా ప్రావీణ్య ప్రదర్శనకూ వేదికగా నిలుస్తాయి. భోజనాలకే పరిమితం కాకుండా, అందరూ కలిసి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ, కబుర్లు చెప్పుకుంటూ సంతోషంగా, ఆనందంగా గడిపేందుకు ఇది ఒక చక్కటి వేదిక అవుతుంది. మన పూర్వీకులు ప్రకృతినే పూజించేవారు. వారి దృష్టిలో తమకు ఆహారాన్నీ, నీడనూ, నారబట్టలనూ అందించే వృక్షాలు గొప్ప దేవతలు. ఫలం, పుష్పం, పత్రం లేకుండా మన పూజలు సంపూర్ణం కావు. సంస్కృతి ముందుకు సాగినా భారతీయులు ఆనాటి మూలాలను మర్చిపోలేదు. మనిషి ఎంతగా ఎదిగినా ప్రకృతికి లోబడక తప్పదని వారికి తెలుసు. అందుకే వృక్షాలను కూడా దేవతార్చనలో భాగం చేశారు. అలాంటి వృక్షాలలో ప్రధానమైన ఉసిరికి కార్తీక మాసంలో ప్రాధాన్యతను ఇచ్చారు. ఈ మాసంలో ఉసిరి చెట్టును సాక్షాత్తూ విష్ణుమూర్తిగా భావించి పూజించాలన్నది పెద్దల మాట. అలాంటి ఆరుబయల్లో అందరూ కలిసి వంటలు వండుకోవడానికైనా, ఔషధభరితమైన ఉసిరి వంటి చెట్ల గాలిని పీల్చుకోవడానికైనా వనభోజనాలు సరైన సందర్భాలు.

ఎక్కడపడితే అక్కడ వనభోజనాలు అంత ఆరోగ్యకరం కాదు కాబట్టి ఉసిరి చెట్టు ఉన్న వనం ముఖ్యం అన్నారు పెద్దలు. వినోదం, ఆరోగ్యం, ఆధ్యాత్మికం, సామాజికం... ఇలా ఏ కోణంలోంచి చూసినా వనభోజనాలకు సాటి మరో సందర్భం కానరాదు! వనం అనే పదానికి అరణ్యాన్ని ప్రేమించడమని అమరకోశం చెబుతుంది. జపానులో కూడా హనామి (హన పువ్వు, మిమస్ చూడటం) పేరుతో మార్చి చివరి వారంలో బంధువులు స్నేహితులతో కలసి ఇదే విధమైన వేడుకను జరుపుకుంటారు.







**సామాజిక కోణం**

వనభోజనాలు సంప్రదాయమే కాదు అందులో సామాజిక కోణమూ వుంది.

స్నేహాన్ని, సమైక్యతను పెంచేదే ఈ కోణం. అంతస్తుల తారతమ్యాలు లేని సమైక్యతా భావం ఈ సహపంక్తి భోజనాల్లో వెల్లివిరుస్తుంది. ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించే క్రమంలో వన భోజనాలు జన భోజనాలుగా వర్ధిల్లుతాయి.

**కార్తీక మాసంలోనే ఎందుకంటే..?**

కార్తీక మాసపు రోజుల్లో బయట గడిపేందుకు వాతావరణం అనువుగా ఉంటుంది. వర్షాలు అప్పటికి తగ్గుముఖం పడతాయి కాబట్టి కీటకాల బెడద కూడా అంతగా ఉండదు. చెట్లన్నీ పచ్చగా కళకళలాడుతూ ఉంటాయి. అలాంటి ఆరుబయలు ప్రదేశంలో అందరూ కలిసి అక్కడే వంటలు వండుకుని తినడం మరీ మంచిది. కుదరని పక్షంలో అందరి ఇళ్లనుంచి తెచ్చిన వంటకాలను ఒకరితో ఒకరు పంచుకుని తినడం కూడా స్నేహ పరిమ ళాలను ఆస్వాదించడానికి అనువుగా ఉంటుంది. అందరూ కుటుంబాలతో వెళ్లడం, చెట్లకింద రకరకాలవంటలు వండుకుని తినడం ఒక అనుభవం. అయితే... ఉసిరి చెట్టు ఉన్న వనంలో వనభోజనాలు చేయడం ఆరోగ్యకరం అంటారు పెద్దలు.

**వెలమ సంఘ కార్తీక వనభోజనాలు**

తాజాగా హైదరాబాద్ ఎస్సార్ నగర్ బిసి వెలమ సంఘం సారథ్యంలో కార్తీక వనభోజనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సికింద్రాబాద్, ట్యాంక్బాండ్



దగ్గర సంజీవయ్య పార్క్లో జరిగిన ఈ కార్యక్రమానికి సూర్య దినపత్రిక అధినేత నూకారపు సూర్య ప్రకాశ రావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.

మహిళలు, చిన్నారులతో పాటు జంట నగరాలలోని వెలమ సంఘ సభ్యులు భారీగా హాజరైన ఈ కార్యక్రమంలో అతిధులుగా ఎన్ వెంకటరమణ. ఎమ్మెల్సీ టి భానుప్రసాదరావు, మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు, ముక్కల అప్పారావు., చొక్కావు వెంకటరమణ, జివిఎల్ ఎన్ రాజు, గొల్లు కృష్ణ, తదితరులు హాజరయ్యారు. సంఘ అధ్యక్షుడు గొల్లు బాబూరావు, ప్రధాన కార్యదర్శి వర్రి ప్రభాకరరావు, ట్రెజరర్ సిహెచ్ అప్పారావు ఇతర ఎగ్జిక్యుటివ్ సభ్యుల సారథ్యంలో జరిగిన ఈ వనభోజనాలలో పెద్దలు పిన్నలు, వయసులు మర్చి పోయి ఆహ్లాద భరిత వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జరిగిన అనేక రకాల ఆటల పోటీలతో పాటు నృత్య ప్రదర్శనలు అందరినీ ఆహ్లాదభరితం చేయటంతో పాటు మళ్లీ కార్తీక మాసం వచ్చే వరకు కావాల్సినంత జ్ఞాపకాలను ప్రోవి చేసింది అనటంలో సందేహం లేదు.








# ఆదిలాబాద్ అగ్ర తాంబూలం ఎవరిదో?





ఆదిలాబాదు జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాలలో ఆదిలాబాదు శాసనసభ నియోజకవర్గం ఒకటి. 2008 నియోజకవర్గాల వునర్విభజనలో భాగంగా ఏర్పడిన ఈ నియోజకవర్గం పరిధిలో ఆదిలాబాదు, జైనథ్, బేల మండలాలు ఉన్నాయి. ఈ అసెంబ్లీ నియోజకవర్గం ఆదిలాబాద్ లోక్సభ నియోజకవర్గం పరిధిలో ఉంది. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం 1,86,348 మంది ఓటర్లు ఉన్నారు.ఈ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి జోగు రామన్న రికార్డు సృూష్టించారు. ఆయన 2014 నుంచి 2018 వరకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తొలి మంత్రి వర్గంలో అటవీ, పర్యావరణ, బిసి సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1952 నుంచి 15 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా నాలుగు సార్లు జోగు రామన్న గెలిశారు. ఆయన మూడు సార్లు టిఆర్ఎస్ తరవున, ఒకసారి టిడిపి తరవున గెలుపొందారు.

ఈ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్ గా పోటీకి దిగారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు నేటికీ పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని. అందుకు స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న నిర్లక్ష్యమే కారణమని తనని గెలిపిస్తే అందుబాటులో ఉండి సమస్యలు చక్కది ద్దుతానం టూ తన ప్రచారం ఆరంభించారు శంకర్.

ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నారై కంది శ్రీనివాస్ రెడ్డి నిలబడ్డారు. పార్టీలో చేరిన నాటి నుంచి జులు తత్వం ఉండటంతో బిసి సమావేశాలప్పుడు జిల్లా పార్టీ అధ్యక్షుడైన సాజిద్ ఖాన్ – కంది శ్రీనివాస్ రెడ్డి ల మధ్య గొడవ చివరికి పార్టీ నుంచి సస్పెండ్ చేసేందుకు దారి తీసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకున్నట్టుగా చెప్పినా... తాజాగా శ్రీనివాస్కి టిక్కెట్ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో అసమ్మతి సెగ బాగా తగిలింది. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు కంది శ్రీనివాస్ రెడ్డికి ఇవ్వడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల రహస్య సమావేశం నిర్వహించడంతో పాటు. కాంగ్రెస్ పార్టీని ఆర్ఎస్ఎస్ కు చెందిన వ్యక్తి నుండి కాపాడాలని డిమాండ్ చేస్తూ సేవ్ కాంగ్రెస్ ఫ్రమ్ ఆర్ఎస్ఎస్ పేరిట రత్నా గార్డెన్ లో కాంగ్రెస్ నేతల ప్రత్యేక సమావేశం జరిపడంతో నేతల సహకారం కందికి కరువైనట్టే కనిపిస్తోంది.

# బోథ్‌లో పాగా వేసేదెవరో?





సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ బోథ్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు స్థానంలో నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్‌కు టికెట్ కేటాయించారు. ఈసారి పార్టీ పరంగా టికెట్ ఇవ్వలేకపోతున్నామని పార్టీ బలపరిచే అభ్యర్థికి సహకరించాలని , గిరిజన కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రాథోడ్ బాపురావు ని బుజ్జగించినట్టు సమాచారం. దీంతో టికెట్ ఎవరికి వచ్చినా తాము కార్యకర్తలుగా పార్టీకోసం పని చేస్తామని చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే రాథోడ్ బాపురావు డైరక్టా కారు దిగి కమలం గూటికి చేరకుండా మధ్యలో కాంగ్రెస్ ను సైతం టచ్ చేసి చూశారు.. తదుపరి కమలం పార్టీలో చేరిపోవటం విశేష్. అయితే ఈనిల్ జాదవ్ తన కు కేసీఆర్ అండ ఉందని నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృఎద్ధి చేసి చూపిస్తానంటూ జనంలో దూసుకుపోతున్నారు.

బిజెపి అభ్యర్థిగా మాజీ ఎంపీ సోయం బావూరావుకు టిక్కెట్ దక్కింది. సోయం బావురావు . భారతీయ జనతా పార్టీ సభ్యునిగా 2019 భారత సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణలోని ఆదిలాబాద్ నుండి భారత పార్లమెంటు కు ఎన్నికయ్యాడు . జేపీ తరవున ఆ పార్టీ సిట్టింగ్ ఎంపీ సోయం బావురావు బరిలో ఉండటంతో బీఆర్ఎస్తో పాటు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. పార్లమెంట్ సభ్యుడిగా జిల్లాలో ఎన్నో అభివృఎద్ధి పనులు చేపట్టానని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు తనకు పోటీనే కాదంటున్నారు. అయితే బోథ్ నియోజకవర్గంలో ఆదివాసీ ఓట్లు అధికంగా ఉన్నాయి. దీంతో బలమైన ఆదివాసీ నేత సోయంను ఇక్కడి నుంచి బరిలోకి దించాలని కాంగ్రెస్ యోచించినా ఫలితం లేదని కనిపిస్తోంది.

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆడె గజేందర్ ను కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. రెండవ లిస్టులో ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించిన వన్నెల అశోకుని కాదని చివరి క్షణంలో ఆడె గజేందర్ కు చోటు కల్పించింది. ఆదివాసి నాయకుడు వన్నెల అశోకుని తొలగించడం పట్ల ఆదివాసి సంఘాలన్నీ కాంగ్రెస్పై గుర్రుగా ఉన్నాయి. అయితే గిరిజనుల అభ్యంతరాలను తెలుసుకుని వారి ఓట్లు అభ్యర్థించి మద్దతు కోరుతానంటున్న గజేందర్ ఏమాత్రం సక్సస్ అవుతాడో? కాగా కాంగ్రెస్ నిరుపేదల పక్షాన నిలుస్తుందని, మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు, బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని బోథ్లో కాంగ్రెస్ గెలువు ఖాయమని చెవుతున్నాడాయన

# చెన్నూరులో త్రిముఖ పోరు





చెన్నూరులో కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతుంది. బీఆర్ఎస్కు గట్టిపోటీ ఇస్తుంది. పార్టీ గ్రాఫ్ పడిపోతుంది. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బాల్క సుమన్ డిఫెన్స్లో పడ్డారు. ఎన్నికల ప్రచారంలో.కాళేశ్వరం బ్యాంక్ వాటర్ బాధిత రైతులు ఆయన్ను అడ్డుకున్నారు. బ్యాక్ వాటర్ తో తమ పంట పొలాలు నీట మునిగి తాము అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పరిష్కారం చూపక పోగా ఓట్ల కోసం ఎలా వస్తారని ప్రశ్నించారు. మరోవైపు ఓయూ జేఏసీ లీడర్లు బాల్క సుమన్తో పాటు సీఎం కేసీఆర్ స్టూడెంట్స్ గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. వారిని మోసం చేసి జీవితాలతో ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు రాక ఎంతో మంది యువకులు రోడ్డున పడ్డారన్నారు. అందుకే, ఈసారి బాల్క సుమన్కు వ్యతిరేకంగా చెన్నూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం చేస్తామని ప్రకటించడం తో ఈ సారి ఓటింగ్ ఎలా ఉండబోతోందన్న ఆందోళనలో ఉన్నా... కేసీఆర్ ప్రచారంతో అంతా ఆరిపోయిందంటున్నారు బిఆర్ఎస్ నేతలు

బీజేపీ దుర్గం అశోక్ కు టిక్కెట్ కేటాయించింది. నేతకాని సామాజికవర్గ అభ్యన్నతి కోసం ఉద్యోగానికి రాజీనామా చేశారు. అనంతరం నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేశారు. చెన్నూర్ నియోజకవర్గంలో గత 10 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు ని ర్వహిస్తున్నారు. అశోక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నేతకాని కులస్తులు అధికంగా ఉన్నారని, అన్ని వర్గాలకు సేవ చేయడంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ ప్రచారం చేస్తున్నారు. తాను ఎల్లప్పుడూ ప్రజల మేలు కోరుతూ, అందుబాటులో ఉంటానన్నారు.

బీజేపీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా కొనసాగుతున్న వివేక్ వెంకటస్వామి. గత కొంత కాలంగా బీజేపీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృఎప్తితో బీజేపీకి రాజీనామా చేసి తన కుమారుడు వంశీ త్వరలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి చెన్నూరు అసెంబ్లీ టిక్కెట్ దక్కించుకున్నారు. మా నాన్న మీద ఓట్టేసి చెబుతున్నా ప్రజలకు అందుబాటులో ఉండి బెల్లంపల్లి నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తా అని చెవుతున్నారు. బాల్క సుమన్ గుండా రాజకీయం చేస్తున్నాడని, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాల్క సుమన్ లాంటి ఎమ్మెల్యేలే కారణమని నిరుద్యోగులు తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో రౌడీ రాజకీయాన్ని అంతమొందించాలని విద్యార్థి లోకం పిలువునిస్తోందని.. . ప తలచుకుంటే ఎలాంటి నాయకుడుకైనా గెలుపోటములు నల్లేరు మీద నడకే అని అనటంలో ఎలాంటి సందేహం లేదని చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ప్రాచారం చేస్తున్నారు.





# ఖానాపూర్ నాయక్ ఎవరు?

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖ శ్యాంనాయక్ కు టికెట్ దక్కలేదు. కేటీఆర్ మిత్రుడు, అనుచరుడు భూక్యా జాన్సన్ నాయక్‌ను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కూడ అభివృఎద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. మరో వైపు నియోజకవర్గంలో బీఆర్ఎస్ లో ఎలాంటి విబేధాలు లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖానాపూర్ లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్లో చేరిన రేఖీనాయక్ ఖానాపూర్లో నా సత్తా ఏంటో చూపిస్తానని బీఆర్ఎస్ నేతలకు సవాల్ చేశారు.

జాన్స్ను అసలు ఎస్టీ కాదంటూ ప్రచారం ఆరంభించి, ఆతని ఓటమే లక్ష్యంఆ పనిచేస్తున్నారు. ఖానాపూర్ కాంగ్రెస్ టిక్కెట్టు కోసం ఆమె ధరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ టిక్కెట్ వేడ్మ బోజ్జు కు దక్కింది. వెడ్మ భోజ్జు పటేల్ ప్రస్తుతం టీ–పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడిలు చేస్తున్న పోరాటాలకు ఆయన మద్దతు ప్రకటించి అనేక కార్యక్రమాలను చేపట్టిన వ్యక్తిగా పేరుంది. పేదల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం ఫెయిల్ అయిందరి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని .9ఏళ్ళు అధికారంలో ఉండి ప్రజల,ఉద్యోగుల కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రమాద భీమా కింద 10లక్షల రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో ఈ నిరంకుశ, దొరల పాలనకు చరమగీతం పాడుతారని హెచ్చరించారు.

ఇక ఈ నియోజకవర్గం నుంచి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎంపి రాథోడ్ రమేష్ బరిలోకి దిగారు. టిడిపిలో అతను 1999లో ఖానాపూర్ అసెంబ్లీ స్థానం (ఎస్టీ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు . ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ కూడా. పనిచేసారు. ఆయన భార్య శ్రీమతి సుమన్ రాథోడ్ ఖానావూర్ అసెంబ్లీ స్థానానికి (200914) ప్రాతినిధ్యం వహించారు. మరియు అతను ఖానాపూర్ అసెంబ్లీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు.2021 నుండి భారతీయ జనతా పార్టీకి చేరారు.. టిడిపి నుంచి కాంగ్రెస్కు ఇప్పుడు బిజెపిలోకి వచ్చి టిక్కెట్ పొందిన రమేష్కు సామాజిక పరంగా మద్దతు ఉంది. అయితే బిజెపి నేతలనుంచి సహకారం ఎంతవరకు కలసి వస్తుందన్నది చూడాలి.

# ఆసిఫాబాద్‌లో గట్టెక్కేదెవరు?





ఆసిఫాబాదు శాసనసభ నియోజకవర్గం నుంచి కోవ లక్ష్మి మరోమారు బిఆర్ఎస్ అభ్యర్థినిగా పోటాఈలోకి దిగారు.1995లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించింది. 1995లో తిర్యాణి మండలం, పంగిడీమాదొర ఎంపీటీసిగా, 2001లో ఎంపీపీగా గెలిచింది. 2006లో తెలుగు దేశం పార్టీ నుండి ఆసిఫాబాదు సర్పంచ్‌గా గెలిచింది. 2010 తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరింది. 2013లో టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఆసిఫాబాదు సర్పంచ్ గా గెలిచింది. 2014లో ఆసిఫాబాదు శాసనసభ నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా గెలిచింది. . 2019లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికల్లో జైనూర్ జెడ్పీటీసీ స్థానం నుండి ఏకగ్రీవంగా ఎన్నికై, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గా ఎన్నికైంది. 2019లో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గా ఎన్నికైంది.

కోవ లక్ష్మి వారసత్వ రాజకీయలోంచే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చింది. ఆమె తండ్రి కొట్నాక్ భీంరావు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. అతను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పని చేశాడు. కేసీఆర్ ఈభివృఎద్ధి తనని గెలిపిస్తుందంటూ విపక్షాలకన్న ప్రచారంలో ముంఉన్నారామె. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ఘన విజయం సాధిస్తా. సీఎం కేసీఆర్కు నా విజయాన్ని కానుకగా అందిస్తా. అని చెవుతున్నారు.

బీజేపీ నుంచి ఈ నియోజకవర్గంలో అజ్మీరా ఆత్మారాం నాయక్ బరిలోకి దిగారు. అధికార పక్షం మీద వ్యతిరేకతతో పాటు బిజెపి పెద్దల ప్రచారం, ప్రధాని మోడీ ప్రభావంతో నెగ్గుకు రాగలనన్న ధిమాతో ఉన్నారాయన. అఖిల భారతీయ బంజారా సేవా సమితి అధ్యక్షుడిగా ఉన్న అజ్మీర శ్యాం నాయక్ కాంగ్రెస్ పార్టీ తరవున బరిలో ఉన్నారు. శ్యామ్ నాయక్ సతీమణి రేఖ నాయక్ ఖానావూర్ ఎమ్మెల్యే ఉండడం తో తాను కూడా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకున్నరు. దీంతో తన ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించి, తన భార్య రేఖానయాక్‌కు బిఆర్ఎస్ టిక్కెట్ రాకపోవటంతో ఆమెతో కలసిభారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అసిఫాబాద్ నుంచి పోటీ చేసే అవకాశాన్ని ఆయనకు కల్పించింది. మొదటి నుంచి నియోజకవర్గంలో తనదైన క్యాడర్ను పెంచుకోవడం.. భార్య రేఖా నాయక్ ఎమ్మెల్యేగా ఉండడం లాంటివి శ్యామ్ నాయక్ గెలువుకి ముఖ్యమైన అంశాలుగా చెప్పవచ్చు.

# బెల్లంపల్లిలోనూ త్రిముఖ పోటీ





బెల్లంపల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దుర్గం చిన్నయ్య కు మరోమారు చాన్సు దక్కింది. పేదల సంక్షేమ ధ్యేయంగా పది ఏండ్లుగా నియోజకవర్గ అభి వృద్ధికి పాటుపడుతున్న చిన్నయ్యకు మూడవ సారి ఓటు వేసితనని గెలిపిస్తారన్న ధీమా వ్యక్తం చేసారాయన. బీఆర్ ఎస్ మ్యానిఫెస్టోలో కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని గుర్తు చేశారు. మహిళలకు రూ. 3వేల ఆర్థిక సాయం చేయనున్నారని తెలిపారు. మూడు గంటల కాంగ్రె స్ కావాలా24 గంటల బీఆర్ఎస్ పార్టీ కావాలా ? అని ప్రజ లు ఆలోచించుకోవాలని ప్రచారం చేస్తున్నారు. కాగా బీఆర్ ఎస్ బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఆరోపణలు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆత్మహత్యాయత్నం చేసిన శేజల్ వ్యవహారం ఎన్నికల ముందు మళ్లీ తెరపైకి వచ్చింది.

బీజేపీ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవిని ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి అసెంబ్లీ నియోజవర్గాల వునర్విభజనలో ఆసిఫాబాద్ నుంచి విడిపోయి కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. తిరిగి 2011లో ఆమె కాంగ్రెస్ తీర్థం వుచ్చుకున్నారు. 2012లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2023లో కాంగ్రెస్కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు.

తాజాగా ఆమె బీజేపీలో చేరడంతో అధి నాయకత్వం పోటీ చేసే అవకాశాన్ని కల్పించింది. కాంగ్రెస్ తరవున గడ్డం వినోద్ పోటీకి దిగారు. జి.వినోద్ తన తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చి 1999లో చెన్నూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేసి ఓడిపోయాడు. ఆయన తిరిగి 2004లో తొలిసారి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా ఎన్నికై, వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో 2004 నుండి 2009 వరకు కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా పని చేశాడు. జి.వినోద్ 2009, 2010లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు.

ఆయన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం పతాక స్థాయికి చేరిన సమయంలో 2 జూన్ 2013న కాంగ్రెస్ పార్టీని వీడి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరాడు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత 2014 మార్చి 31న తిరిగి కాంగ్రెస్లో చేరాడు. ఆయన 2014లో చెన్నూరు అసెంబ్లీకి పోటీచేసి ఓడిపోయాడు.1 జి.వినోద్ తర్వాత 2016లో టీఆర్ఎస్ లో చేరి 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా మొండిచేయి చూపించడంతో బెల్లంపల్లి నియోజకవర్గం నుండి బిఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పోయాడు. జి.వినోద్ 2020లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాడు

# మంచిర్యాలలో గట్టెక్కేది ఎవరు?





మంచిర్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నడిపెల్లి దివాకర్ రావు, పో టీలోకి దిగారు. గతంలో 1999, 2004 ఎన్నికల్లో మంచిర్యాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా వరసగా రెండు సార్లు గెలిచారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవలందించారు. తరువాత, 2014, 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ నుంచి విజయం సాధించారు. ఇప్పుడు ఆయన టీఆర్ఎస్ కొత్త పేరు.. బీఆర్ఎస్ తరవున మరోమారు రంగంలో దిగేందుకు సర్వం సిద్ధమైంది. ఈ సారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలన్నదే ఆయన లక్ష్యం.

దివాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్న గత పదేళ్లలో నియోజకవర్గ అభివృ్ఎద్ధికి చెప్పుకోదగిన విధంగా కృా ఎషిచేశారనే విషయాన్ని స్థానిక ప్రజలు కూడా అంగీకరిస్తారు. ముఖ్యంగా ఆయన పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాడి మంచిర్యాలకు మెడికల్ కాలేజీ సాధించిపెట్టాడు. రాకుండా అడ్డుపడాలని ఎన్ని డ్రామా రాజకీయాలు నడిచినా చివరకు మంచిర్యాలకు మెడికల్ కాలేజీ వచ్చింది. ఈ కాలేజీ కోసం ఆయన గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాళ్ళకి చక్రాలు కట్టుకుని తిరిగారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీల్లో మెడికల్ కాలేజీ ఒకటి. అది నెరవేరడంతో ఈసారి టికెట్ కూడా ఆయనకు దక్కడంతో గెలువు ఖాయమన్న ధీమా కనిపిస్తోంది.

మంచిర్యాల నియోజకవర్గ బీజేపీ టికెట్ ఊహించినట్లుగానేఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావుకు దక్కింది. రఘునాథ్ రావు 2018 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత జిల్లా అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృాఎషి చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పోరాడుతూనే.. మరోవైవు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు దగ్గరయ్యారు. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులపాలు చేశారన్నారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ మోసం చేసిందని, రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ మోసం చేస్తోందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను తరిమికొట్టాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజలు కోరుకుంటున్న అభివృాఎద్ధి జరుగుతుందన్నారు.

మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థిగా మరోసారి టీపీసీసీ స్ట్రాటజీ కమిటీ చైర్మన్ ప్రేమ్సాగర్రావు ను ఏఐసీసీ ప్రకటించింది. మంచిర్యాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ప్రేమ్సాగర్రావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేరని ఆయన అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని అంటున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు.

## భూ మాత కాదు కాంగ్రెస్ వస్తే భూ 'మేతే'

● కాంగ్రెస్ వస్తే దళారి వ్యవస్థే ● 5 వేల పెన్షన్ అందిస్తాం ● ఎకరానికి 16 వేలకు రైతు బంధును పెంచుతాం ● మరిపెడ ప్రజా ఆశీర్వాద సభలో గులాబీ దళపతి కేసీఆర్




మహబూబాబాద్ ప్రతినిధి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అధికారం వస్తే ధరణి పోర్టల్ తీసి బంగాళాఖాతంల పడేసి దాని స్థానంల భూమాత పోర్టల్ తీసుకుని వస్తే భూ మాత కాదు కాంగ్రెస్ భూ 'మేతే' నని బీఆర్ ఎస్ గులాబీ దళపతి,సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ పట్టణంలో ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై మాట్లాడారు. 50 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో పది సంవత్సరలోనే తెలంగాణ ప్రభుత్వ అభివృాఎద్ధిని చూడాలన్నారు. 2014 మ్యానిపెస్ట్ లో విధి వంచితులను ఆదుకునేందుకే వారికి పెన్షన్ సౌకర్యం కల్పించామన్నారు.

ప్రభుత్వం అధికారం లోకి రాగానే 5 వేల పెన్షన్ అందిస్తామని, ఏకరానికి 16 వేలకు రైతుబంధును పెంచుతామన్నారు.కాంగ్రెస్ పాలించే కర్ణాటకలో కేవలం ఐదు గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారని అదే తెలంగాణలో 24 గంటలు కరెంటు ఇస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక 3500 గిరిజన తండాలను గ్రామ పంచాయతీ లను ఏర్పాటు చేశామని,డోర్నకల్ నియోజక వర్గం లో 82 జీపీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ నేతలు రైతుబంధు దుబారా అంటున్నారు. 24 గంటల కరెంటు అవసరమే లేదని చెవ్తున్నరు, ధరణి పోర్టల్ తీసి బంగాళాఖాతంల పడేసి దాని స్థానంల భూమాత తెస్తమంటున్నరు అబద్ధాల మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలను నమ్మి ఓటేస్తే మోసపోతారని ఆగమాగం కాకండి అన్నారు..

ఓటు వేసే ముందు పార్టీ వైఖరి, చరిత్రను చూడాలి : ఓటు వేసే ముందు పార్టీ వైఖరి, చరిత్రను చూడాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన రూ.200 పెన్షన్ను వేయి రూపాయలు, తర్వాత రూ.2 వేలకు పెంచినమని రాబోయే రోజులో దాన్ని రూ.5 వేలకు పెంచబోతున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 3 కోట్ల మందికి కంటి పరీక్షలు చేసి 80 లక్షల మందికి అద్దాలు ఇచ్చిమన్నారు. గ్యారెంటీగా చెబుతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వ మే వస్తుందన్నారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ తనతో పోట్లాడి 5 దఫాలుగా నిధులు తీసుకువెళ్లారన్నారు.అశేష జనానికం కనబడుతున్న ఈ సభ ద్వారా ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలువు ఈ రోజే డిక్లర్ అయ్యిందని కేసీఆర్ స్పష్టం చేశారు.ఈ సారి సీనియర్ నాయకుడైన ఎమ్మెల్యే రెడ్యానాయక్ హోదా పెంచుతామని ప్రజల కరతలధ్వనుల మధ్య ప్రకటించారు.సీఎం కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు : ఎమ్మెల్యే రెడ్యానాయక్ సీఎం కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడని ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ అన్నారు.సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి గా గెలిపించుకొని రాష్ట్రాని అభివృాఎద్ధి పథంలో నడిపించుకునేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తన రాజకీయ జీవితంలో ఎంతోమంది సీనియర్ నాయకులను మర్రి చెన్నారెడ్డి లాంటి ముఖ్యమంత్రి చూశానన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. డోర్నకల్ నియోజవర్గంలో మరిపెడ ను రెవెన్యూ డివిజన్ గాఏర్పాటు, నియోజకవర్గంలో 15 శాతం మంది దళితులు ఉన్నారని ఒకే విడతలో దళిత బంధు అమలు చేయాలని, మాకుల వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృాఎద్ధి కి 5కోట్లు మంజూరు చేయాలని,డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో ఇంటర్, డిగ్రీ కాలేజీ మంజూరు కోసం, ఎస్సారెస్పీ డిబియం 60 కాల్వకు సిమెంట్ లైనింగ్ పనులు, డోర్నకల్ మండలంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని సభ వేదిక పై నుండి సీఎం కేసీఆర్ ను కోరారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జడ్పీ చైర్ పర్సన్ బిందు,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు, మహేందర్ రెడ్డి, డిఎస్ రవిచంద్ర, మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ, సత్యనారాయణ రెడ్డి, తోట లాలయ్య, రామసహాయం రంగారెడ్డి, శ్రీ రంగారెడ్డి,రాంలాల్,ఎంపిపిలు,జెడ్పిటిసి లు, యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ గులాంగిరి ఎవరిదో?





నిర్మల్ లో బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పోటీలో ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వణుకు వుడుతోందని, ఆ పార్టీలు ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం చేయలేకపోతున్నాయని ప్రస్తుతం మేనిఫెస్టోలోని అన్ని పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ఆ పార్టీలను ప్రజలు నమ్మడం లేదని, ఆ పార్టీల నేతలకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదంటూ ప్రచారం ఆరంభించారాయన. ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న బీఆర్ఎస్ను ఆశీర్వదించాలని ప్రజలంతా తనకే అండగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోని గిరిజనులు, ఆదివాసీల సమగ్రాభివృాఎద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, తండాలను తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్దేనని నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయంతో తండాలను గిరిజనులే అభివృాఎద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. తండాలు ఎలా వురోగమిస్తున్నాయో కండ్ల ముందు కనిపిస్తుందని వెల్లడించారు.

బిజేపీ తరవున పోటీలో ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి 2009లో నిర్మల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచాడు. మహేశ్వర్ రెడ్డి 2006లో మహేశ్వర ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు ప్రారంభించి నిర్మల్ నియోజకవర్గం అంతా పాదయాత్రలు చేపట్టి ప్రజలకు దగ్గరై 2009లో ప్రజా రాజ్యం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరవున నిర్మల్ నియోజకవర్గం నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పై 2545 ఓట్లతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కావడంతో ఆయన కూడా కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి 2014లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరవున పోటీ చేసి మూడో స్థానంలో నిలిచాడు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి అనంతరం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితుడయ్యాడు. ఆయన 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరవున పోటీ చేసి ఓడిపోయారు. 2021 జూన్ 26న తెలంగాణ రాష్ట్రంలో ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్గా నియమితులయ్యాడు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని పీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీస్ జారీ చేయడంతో 2023 ఏప్రిల్ 13న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జేపీ నడ్డా సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరాడు.

నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీ హరి రావు పోటీ చేసుంలన్నరు. మామడ మండలం దిమ్మదుర్తి కి చెందిన శ్రీహరి రావు వృ ఎత్తిరీత్యా న్యాయవాది. గుల్బర్గా నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందిన ఈయన 1995లో కాంగ్రెస్ నుంచి మామడ మండలాధ్యక్షునిగా గెలుపొందారు. అదే ఏడాది యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా నియమితులయ్యారు. 2001లో మామడ జడ్పీటిసి గా ఎన్నికైన అనంతరం జడ్పిలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా ఉన్నారు. 2002లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005లో పిసిసి సభ్యులుగా ఉన్నారు. 2007లో టీ ఆర్ ఎస్ లో చేరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక నేతగా ఎదిగిన ఈయన 2009 లో టీ ఆర్ ఎస్ నుండి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. 2010 నుంచి మూడేళ్ల పాటు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. 2014లో అదే పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2018 లో ప్రస్తుత మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఏడాది జూన్ 14న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం వుచ్చుకున్నారు. అప్పటినుంచి పార్టీకి వూర్వ వైభవం తెచ్చేందుకు విశేషంగా కృాఎషి చేశారు.

## ముధోల్‌లో సత్తా చాటేది ఎవరు?





ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ మమరోమారు విఠల్ రెడ్డికే టిక్కెట్ ఇచ్చింది. అయితే ఈ యన మీద అక్కడక్కడా నిరసనలు కనిప్సితున్నాయి. తానూరు మండలం జాహౌల( బి) గ్రామం రోడ్ షోలో విఠల్ రెడ్డికి ఇక్కడ కూడా ఛేదు అనుభవం ఎదురైంది. 2017లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఒక ఎకరం భూమిని ఇచ్చిన నిర్వాసితులకు ఇప్పటి వరకు న్యాయం చేయలేదని డిమాండ్ చేస్తూ విఠల్ రెడ్డి ప్రచారాన్ని అడ్డుకున్నారు స్థానికులు. లోకేశ్వరం మండలం వాటోలి గ్రామంలోనూ ఇదే తంతు. విఠల్ రెడ్డి ప్రచారాన్ని స్థానికులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముధోల్ మండలం గన్నోర గ్రామంలోను సేమ్ టూ సేమ్ సీన్. బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డికి మద్దతుగా ప్రచారానికి వెళ్ళిన రమాదేవిని అడ్డుకున్నారు స్థానిక యువకులు. అయితే కాంగ్రెస్, బీజేపీ మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని . తెలంగాణలో రూ. 2016 తో మొదలు కొని రూ. 4016 వరకు వివిధ రకాల పెన్షన్లను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని, మోడీ స్వరాష్ట్ర మైన గుజరాత్తో కేవలం రూ. 800ల పెన్షన్ అంది స్తున్నారని . కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఒక్క దేవాలయాన్ని నిర్మిం చలేదంటూ ప్రచారం హోరెత్తిస్తున్నారు.

మరోవైవు బీజేపీ నుంచి రామారావు పటేల్ ఈ నియోజకవర్గంలో రంగంలో ఉన్నారు. గత కొన్నేళ్లుగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా కూబా వ్యవహరించిన రామారావు పటేల్ అనూహ్యంగా ఆ పార్టీకి రాజీనామా చేసిక మలం తీర్థం వుచ్చుకున్నారు. కిసాన్ గల్లీ అంటేనే బీజేపీ అడ్డా అని, బూతు స్థాయి కార్యకర్త నుండి ప్రతి నాయకున్ని కంటికి రెప్పలా కాపాడు కుంటానని, ఏ సమయంలో ఆపద వచ్చిన కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిర్మల్ జిల్లా ముధోల్ తాలూకా కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ప్ర కటించడంతో ప్రజల మధ్య ప్రచారానికి సిద్ధమైంది. దీంతో రాజకీయ సందడి మొదలైంది. ముధోల్ రాజకీయంలో ఎమ్మెల్యేగా అనుభవం ఉన్న నారాయణరావు పటేల్ మళ్ళీ రాజకీయంగా రానున్న తరుణంలో తాలూకాలో ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నారాయణరావు పటేల్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ నుండి పోటీ చేశారు. ఇప్పటికే కర్ణాటక ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ విజయభేరి మోగించడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతుందని తను గెలుస్తానన్న ధీమాలో ఆయన ఉన్నారు.

## సిర్పూర్ సింగం ఎవరో?





నియోజవర్గ ప్రజలే నాకు కొండంత అండ అని, కార్యకర్తలే నా బలం.. బలగమని ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని సిర్పూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప ధీమాతో ఉన్నారు. 2018 ఎన్నికల్లో ఇక్కడ నుంచి కోనేరు కోనప్ప.. బీఆర్ఎస్ పార్టీ తరవున పోటీ చేసి విజయం దక్కించుకు న్నారు. 2014లోనూ ఈయనే ఇక్కడ విజయం దక్కించుకున్నారు. అయితే, అప్పట్లో బీఎస్పీ తరవున పోటీ చేయడం గమనార్హం. తర్వాత బీఆర్ ఎస్ తీర్థం వుచ్చుకుని 2018లో ఆ పార్టీ టికెట్పైనే పోటీకి దిగారు. 1997 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. సిర్పూర్ నియోజవర్గ ప్రజలు నాకు ఎప్పుడూ అండగా నిలిచారు. ఈసారి కూడా నాకు నాతోనే ఉంటారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఉన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలు పొందుతున్నారు. నేను కూడా వ్యక్తిగతంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నా. ప్రతి గ్రామాన్ని అభివృాఎద్ధి చేశాను. పదేళ్లుగా అభివృాఎద్ధి జరుగని గ్రామం లేదు. సంక్షేమ పథకాలు చేరని ఇల్లులేదు. ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలే నన్ను తప్పకుండా గెలిపిస్తాయి. ఎస్పీఎంను తెరిపించిన ఘనత మాదే. అంటున్నారాయన.

ఈ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో బీజేపీ తరవున పోటీ చేసి ఓడిపోయిన పాల్వాయి హరిష్ బాబు.. దూకుడుగా ఉన్నారు. ఈ దఫా బీజేపీ గెలువు ఖాయమని లెక్కలు వేసుకుంటున్నారు.అయితే, ఇక్కడ బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదువుతోంది. పల్లెపల్లెకు తిరుగుతున్నారు. సైలెంట్గా ఆయన ప్రజలకు చేరువ అవుతున్నారు. బీజేపీ విధానాలను వివరిస్తున్నారు. అదేసమయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. ఇక, ఎమ్మెల్యే కోనప్ప ప్రజలకు అందుబాటులో లేరని ఆయన కేవలం హైదరాబాద్కే పరిమితం అవుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. మొత్తంగా హరీష్ బాబు గత కొన్నాళ్లుగా ప్రజల తోనే ఉన్నారు. పాల్వాయిపై సింపతీ ఉండడం వాస్తవమేనని పరిశీలకులు చెబుతున్నారు.

కాంగ్రెస్ నుంచి రంగంలో ఉన్న రావి శ్రీనివాస్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. యువకుడు కావటం,తో పాటు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న హామీలు ఇచ్చిన 6 గ్యారెంటీలు తనని గెలిపిస్తాయని చెవుతున్నారాయన.

# బీసీ బిల్లే అంతిమ లక్ష్యం

● బీసీ ముఖ్యమంత్రి ఒకే ● పార్లమెంటులో బీసీ బిల్లును ఎందుకు పెట్టడం లేదు ● అగ్రకులాలకు అడగకుండానే పదిశాతం రిజర్వేషన్లు ● గత 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్న బీసీలను పట్టించుకోరా ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి బీసీలకు ఇస్తామని ప్రకటించారు. అందుకు బిజెపి పార్టీని అభినందిస్తున్నాం. రాష్ట్రంలోని బీసీ వాదం బలంగా ఉందని బిజెపి పార్టీ గుర్తించింది. బీసీ సీఎం ప్రకటించడం బీసీలకు గర్వకారణం, కానీ మిగతా పార్టీలు కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ పార్టీలు బీసీలను గుర్తించకపోవడం శోచనీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆవేధన వ్యక్తం చేశారు. అన్నీ పార్టీలు అంగబలం అర్థ బలం ఉన్న సమర్థులైన బిసి నాయకులు చాలా నియోజకవర్గాలలో ఉన్నప్పటికీ వారికి టికెట్లు కేటాయించకుండా అన్యాయం చేశారు. బి.ఆర్.ఎస్ కేవలం 23 సీట్లు కేటాయించి అన్యాయం చేసిందని, బీసీలు గగ్గోలు పెడుతుంటే ఇంకోకా అడుగు వెనక్కు వేసి వేసి కాంగ్రెస్ 20 సీట్లు కేటాయించి అన్యాయం చేయడం లో పోటీ పడింది. కాంగ్రెస్ పార్టీ - ప్రతి పార్లమెంటు, నియోజకవర్గంలో రెండు సీట్లు కేటాయిస్తామని బీసీలను ఊరించి - ఊరించి ఆశాభంగం కలిగించారు. ఈ పార్టీలన్నీ అగ్రకులాల పార్టీలుగా ముద్ర వేసుకున్నాయని విమర్శించారు. బీసీలు ఈ పార్టీలకు తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. బిజెపి పార్టీ బీసీలకు ముఖ్యమంత్రి పదవి ప్రకటించడంలోనే సరిపెట్టరాదు. అది బీసీ ఉద్యమంలో ఒక భాగం. అంతకంటే ముఖ్యమైంది బీసీ బిల్లు పార్లమెంటులో పెట్టడం - బీసీ బిల్లు పార్లమెంటులో పెడితే బీసీలకు చట్టసభలలో 50% అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు బీసీలకు రిజర్వు అవుతాయి. బి.సి బిల్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా కొన్ని వేల ఉద్యమాలు - బహిరంగ సభలు జరిపాము. ప్రధాన మంత్రులను, కేంద్ర మంత్రులను, ప్రతిపక్షాలలో కలిసి చర్చలు జరిపాం. కానీ ఇంతవరకు గతంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం - ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కానీ తగురీతిలో స్పందించడం లేదు. బిజెపి పార్టీ కేంద్రంలో బీసీని ప్రధానమంత్రిని చేసింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రిని ప్రకటించింది. అందుకు ఆ పార్టీ పట్ల అపార గౌరవం ఉంది. అంతవరకు బీసీల పట్ల అనుకూల వైఖరియున్న బిజెపి పార్టీని బీసీలు పెట్టాలని బీసీలు కోరడం తప్పలేదు. దీనిని బిసి వ్యతిరేక వైఖరిగా చిత్రీకరించడం బిజెపికి తగదు. మా పోరాటం కొత్తది కాదు. ఇది 30 సంవత్సరాల పోరాటం. బి.సి బిల్లు పెట్టె వరకు పోరాటం ఆగదు. బి.సి బిల్లు పెడితే 50 శాతం రిజర్వేషన్లు వస్తాయి. రాజకీయ పార్టీల దయ - దాక్షిణ్యాల మీద ఆధారపడడం యుండదు. అప్పుడు రాజ్యాంగబద్ధంగా ఎస్సీ/ఎస్టీల మాదిరిగా జనాభా ప్రకారం టికెట్లు వస్తాయి. బీసీలకు ఎక్కువ సీట్లు బిజెపి పార్టీ కేటాయించింది. సీట్లు ప్రకటన శాశ్వత పరిష్కారం కాదు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి, బీసీలకు జనాభా ప్రకారం చట్టసభలలో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

